RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 56 గురువారం 09 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## సారీ చెప్పిన పొన్నం



- పీసీసీ చీఫ్ నివాసంలో అడ్లూరి, పొన్నం భేటీ
- అడ్లూరి లక్ష్మణ్ పై పొన్నం వ్యాఖ్యల వివాదం
- ఇరువురినీ ఇంటికి పిలిపించుకున్న మహేశ్ గౌడ్
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు
- పొన్నం క్షమాపణ చెప్పడంతో సమసిన వివాదం

తెలంగాణ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ల మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది. అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పి వివాదానికి ముగింపు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ నిర్వహించిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేయడం, దీనికి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియా వేదికగా వివరణ ఇవ్వడమూ విదితమే.ఈ వివాదం కాస్తా ముదురుతుండడంతో - మిగతా 2 లో

## నేడే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్

- నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం
- షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎన్నికల నోటిఫికేషన్
- రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరణ

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం రేపు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. రేపు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది.నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరించనున్నారు. తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదట ఎంపీటీసీ, - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్





- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశనం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య
- ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన

## దేశంలో 1జీబీ డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్ కంటే తక్కువ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- భారత్‌లో పెట్టుబడులకు ఇదే మంచి సమయమని పెట్టుబడిదారులకు పిలుపు
- మేడ్-ఇన్-ఇండియా 4జీ స్టాక్ ఎగుమతికి సిద్ధం
- ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో ప్రధాని మోదీ ప్రకటన
- దేశంలోని దాదాపు అన్ని జిల్లాలకు చేరిన 5జీ సేవలు
- భారీగా పెరిగిన మొబైల్ ఫోన్ల తయారీ, ఎగుమతులు
- ఆసియాలోనే అతిపెద్ద డిజిటల్ ఫోరంగా ఇండియా మొబైల్ కాంగ్రెస్



దేశంలో మొబైల్ తయారీ రంగం దశాబ్ద కాలం నుంచి ప్రత్యక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. మొబైల్ ఫోన్ల తయారీలో 28రెట్లు, ఎగుమతుల్లో 127 రెట్లు వృద్ధి నమోదైనట్లు చెప్పారు. దిల్లీలో ఇండియా మొబైల్ కాంగ్రెస్‌ను ప్రారంభించిన అనంతరం ప్రసంగించిన ప్రధాని మోదీ, దేశంలో 1జీబీ వైర్‌లెస్ డేటా ఖరీదు ఒక కప్పు తేనీరు కంటే తక్కువ అని చెప్పారు. ఎలక్ట్రానిక్ - మిగతా 2 లో

## కోర్టుల్లో జడ్జిలకు అర్థమయ్యేదాకా పోరాటం చేస్తాం




- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న కవిత
- గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ
- ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శ

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన

- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటన
- మత్స్యకారుల కోసం సముద్రంలో ప్రయాణం
- ఉప్పాడ మత్స్యకారులతో భేటీ, వారి సమస్యలు తెలుసుకోనున్న పవన్
- సముద్ర కాలుష్యంపై స్వయంగా పరిశీలనకు పడవ ప్రయాణం
- మత్స్యకారులను ఉద్దేశించి ఉప్పాడలో ప్రసంగం
- నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




## పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి



- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- రాష్ట్రంలో పెట్టుబడుల కోసం వచ్చిన ప్రతిపాదనలపై చర్చ
- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- రూ.1.14 లక్షల కోట్ల విలువైన 30కి పైగా ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం
- సుమారు 67 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు
- ఐటీ రంగంలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు రూ.87,520 కోట్ల పెట్టుబడి
- ప్రాజెక్టుల వేగవంతమైన అమలుకు ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయం
- 15 నెలల్లో తమ ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడి

15 నెలల కాలంలో పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 11వ ఎస్ఐపీబీ (పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఐటీ, ఇంధనం, టూరిజం, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో 30కి పైగా ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 67 వేల ఉద్యోగాలు వస్తాయని అంచనా. ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. రూ.87,520 కోట్లు పెట్టుబడి పెట్టనున్న రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్‌కు ఆమోదించింది.రైడెన్ ఇన్ఫో టెక్ డేటా సెంటర్ ఏర్పాటు అతి పెద్ద ఘనతగా ఎస్ఐపీబీ భావిస్తోంది. అతిపెద్ద ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ సాధించడంపై ఐటీ మంత్రి నారా లోకేశ్‌కు సీఎం చంద్రబాబు, మంత్రుల అభినందనలు తెలిపారు. 3 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఎస్ఐపీబీ సమావేశంలో ప్రాజెక్టుల వారీగా లోతైన చర్చ జరిగింది. - మిగతా 2 లో



## భాణాసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం

## ఆరుగురు సజీవ దహనం

- కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్, హోం మంత్రి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో ఫోన్‌లో సీఎం చంద్రబాబు సమీక్ష
- వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని అధికారులకు ఆదేశం
- బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి భరోసా
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మంత్రి మంత్రి నారా లోకేశ్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరంలోని గణపతిగ్రాండ్ ఫైర్‌వర్క్స్ లో జరిగిన పేలుడులో ఆరుగురు మృతి చెందారు. దీపావళి పండుగ కోసం బాణసంచా తయారు చేస్తుండగా ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. గణపతిగ్రాండ్ ఫైర్ వర్క్స్‌లో తయారైన బాణసంచాను ఉమ్మడిగోదావరి జిల్లాలకు సరఫరా చేస్తుంటారు. మరికొన్నిరోజుల్లో దీపావళి పండగ ఉండటంతో ఇక్కడ పెద్దఎత్తున తయారైన బాణసంచా నిల్వలు ఉన్నాయి. ఈ సమయంలోనే ఇక్కడ విషాదకర ఘటన చోటు చేసుకుంది.రాయవరంలో భారీ అగ్ని ప్రమాదం: రాయవరంలోని గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్స్‌లో మధ్యాహ్నం సమయంలో హఠాత్తుగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ప్రమాదంలో ఆరుగురు సజీవ దహనమయ్యారు. మృతులు పరిశ్రమ యజమాని సత్తిబాబు, పాక అరుణ, చిట్టూరి శ్యామల, కుడుపూడి జ్యోతి, పెంకే శేషారత్నంగా గుర్తించారు. ప్రమాదంలోనలుగురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండగా కాకినాడ జీజీహెచ్‌లో ముగ్గురికి, ప్రైవేట్ ఆస్పత్రిలో ఒకరికి చికిత్స అందిస్తున్నారు.ఘటనాస్థలిని రామచంద్రపురం ఆర్డీవో అఖిల పరిశీలించారు. అయితే మంటలు ఈ బాణసంచా కేంద్రంలోకి రావడానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. దీనికి షార్ట్‌సర్క్యూట్ ఏమైనా కారణమై ఉంటుందా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి.ప్రమాదం వాటిల్లిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది చేరుకుని - మిగతా 2 లో

# సంపాదకీయం

## అమెరికాలో భారతీయ విద్యార్థులకు రక్షణ లేదా




అమెరికా ఎందరో భారతీయ విద్యార్థులకు, నిపుణులకు ఉన్నత భవిష్యత్తును అందించే కలల దేశం. టెక్నాలజీ, వైద్యం, విద్య, వ్యాపారం వంటి కీలకమైన రంగాల్లో అమెరికా అభివృద్ధికి భారతీయులు ఎనలేని సేవలందిస్తున్నారు. తమ మేధస్సుతో, కృషితో ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. ఇటీవలి కాలంలో ఆశావహులకు ఈ 'అమెరికన్ డ్రీమ్' ఒక పీడకలగా మారుతోందా? అనే ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. భారతీయ విద్యార్థులపై పెరుగుతున్న నేరాలు, జాతి వివక్ష దాడులు వారి భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో ఒక భారతీయ మేనేజర్‌ను అత్యంత కిరాతకంగా శిరచ్ఛేదం చేసిన ఘటన, మాస్టర్స్ డిగ్రీ చదువుతున్న ఒక తెలుగు దంత వైద్యుడిని గ్యాస్ స్టేషన్‌లో కాల్చి చంపిన విషాద ఘటనలు కేవలం వార్తలు కావు. అవి అమెరికాలో నివసిస్తున్న భారతీయ వలసదారుల ప్రమాదకర పరిస్థితులకు నిలువుటద్దం. తుపాకులు సులభంగా లభించే సమాజంలో, ఆత్మరక్షణకు పరిమిత అవకాశాలున్న భారతీయ విద్యార్థులు ఎంత బలహీనంగా ఉన్నారో ఈ విషాద ఘటనలు స్పష్టం చేస్తున్నాయి.అమెరికా రాజ్యాంగ రెండో సవరణ ప్రకారం, అమెరికన్ పౌరులు చట్టబద్ధంగా తుపాకులను కలిగి ఉండవచ్చు. కానీ ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులకు ఆ హక్కు లేదు. కేవలం శాశ్వత నివాసితులు మాత్రమే తుపాకులను చట్టబద్ధంగా కొనుగోలు చేయగలరు. చిన్న నేరస్థులు కూడా తేలికగా ఆయుధాలు పొందగలిగే దేశంలో ఈ అసమానతే విదేశీ విద్యార్థులను నిస్సహాయ బాధితులుగా మారుస్తోంది. ఈ నేపథ్యంలో పౌరులు తుపాకులను కలిగి ఉండటాన్ని అమెరికా పూర్తిగా నిషేధించాలి, లేదా విదేశీ విద్యార్థులకు కూడా పరిమితంగానైనా ఆత్మరక్షణ హక్కును కల్పించాలి. ఈ పరిమితుల మధ్య కూడా విద్యార్థులకు ఆత్మరక్షణ కోసం కొన్ని చట్టబద్ధమైన మార్గాలు అందుబాటులో ఉన్నాయి. పెప్పర్ స్ప్రే, స్టన్‌గన్, టేజర్ వంటి ప్రాణాంతకం కాని పరికరాలు అమెరికాలోని చాలా రాష్ట్రాల్లో చట్టబద్ధమైనవి. ఇవి దాడి చేసేవారిని తాత్కాలికంగా నిలువరించి, బాధితులు తప్పించుకోవడానికి లేదా సహాయం కోసం అరవడానికి విలువైన సమయాన్ని అందిస్తాయి. ఈ పరికరాలు ఉపయోగించడానికి సులభమైనవి, సురక్షితమైనవి. భారతీయులు బాగా సంపాదిస్తారని, శారీరకంగా బలహీనులని, ఎదురు తిరగరని ఒక ప్రమాదకరమైన అపోహ దుండగులలో ప్రచారంలో ఉంది. ఈ కారణంగానే భారతీయులను సులభ లక్ష్యాలుగా ఎంచుకుంటున్నారు. ఈ దృక్పథం మారాలి. అమెరికా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న భారతీయులు కేవలం ఆర్థిక వనరులు కాదు, ఆ దేశ సమాజంలో అంతర్భాగం. కేవలం పెప్పర్ స్ప్రేలు, స్టన్‌గన్‌లు మాత్రమే దీనికి శాశ్వత పరిష్కారం కాదు. కాబట్టి భారతీయ సమాజం సంఘటితంగా తమ భద్రతపై గళం విప్పాలి. భారత ప్రభుత్వం కూడా అమెరికా ప్రభుత్వంతో దౌత్యపరమైన మార్గాల ద్వారా ఈ సమస్య తీవ్రతను తెలియజేసి, తమ పౌరుల రక్షణకు కఠినమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకురావాలి. అమెరికాలో భారతీయులు కేవలం అతిథులు కారు, ఆ దేశ ప్రగతిలో భాగస్వాములు. వారి భద్రతను నిర్లక్ష్యం చేయడం అంటే, ఆ దేశం తన భవిష్యత్తును తానే ప్రమాదంలో పడేసుకోవడమే.

## సొంత నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన

**మొదటిపేజీ తరువాయి** - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ తన నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటనకు సిద్ధమయ్యారు.ఆయన పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. ముఖ్యంగా, సముద్ర జలాలు కలుషితమవుతున్నాయని వారు చేస్తున్న ఫిర్యాదులను స్వయంగా పరిశీలించేందుకు ఆయన సముద్రంలోకి వెళ్లనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది.వివరాల్లోకి వెళితే, ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు చాలా కాలంగా సముద్ర కాలుష్యం వల్ల జీవనోపాధి కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని నిర్ణయించుకున్న పవన్ కల్యాణ్, అధికారులతో కలిసి పడవలో సముద్రంలో ప్రయాణించి కాలుష్య ప్రభావిత ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ పర్యటన ద్వారా మత్స్యకారుల వాదనల్లోని వాస్తవాలను గ్రహించి, తగిన చర్యలు చేపట్టాలని ఆయన భావిస్తున్నారు.సముద్ర పర్యటన అనంతరం, పవన్ కల్యాణ్ ఉప్పాడలో మత్స్యకారులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. వారి సమస్యలను విని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు. ఇదే పర్యటనలో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన కూడా చేయనున్నారు.

## కోర్టుల్లో జడ్జిలకు అర్థమయ్యేదాకా పోరాటం చేస్తాం

**మొదటిపేజీ తరువాయి** - గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై న్యాయస్థానాల్లో న్యాయమూర్తులకు అర్థమయ్యే వరకు పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. యువకులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిందని, రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలనే భర్తీ చేశారని ఎద్దేవా చేశారు. గ్రూప్-1 అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆయనను నమ్మారని, వారి పక్షాన నిలబడాలని సూచించారు.

## సారీ చెప్పిన పొన్నం



**మొదటిపేజీ తరువాయి** - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రులు ఇద్దరినీ తన నివాసానికి ఆహ్వానించి ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చారు. బుధవారం ఉదయం మహేశ్ గౌడ్ నివాసంలో భేటీ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. "నేను ఆ వ్యాఖ్యలు చేయకపోయినా, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నాను. అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు" అని అన్నారు.

# బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం



**మొదటిపేజీ తరువాయి** - మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే పేలుడు సమయంలో 40 మంది కార్మికులు విధుల్లో ఉన్నారు. భారీ పేలుడు ధాటికి కుప్పకూలిన షెడ్డు గోడ గోడ శిథిలాల కింద మరికొందరు కార్మికులు ఉండొచ్చని సమాచారం.ఘటనపై స్పందించిన కలెక్టర్: ఘటనపై జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ స్పందించారు. వారం క్రితమే బాణసంచా తయారీ కేంద్రాన్ని స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి అన్ని రక్షణ చర్యలు ఉన్నట్లు నివేదిక ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అగ్నిప్రమాద నివారణ పరికరాలను గోదాము యజమానులు సక్రమంగా వినియోగించారా లేదా? అనే విషయాన్ని పరిశీలిసు_్తన్నామని వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటున్నామని తెలియజేశారు.విచారం వ్యక్తం చేసిన పీఎం, సీఎం: ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై పీఎం మోదీ, సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యుల కు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలానే గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రమాద కారణాలు, ప్రస్తుత పరిస్థితికి సంబంధించి వివరాలను అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సహాయకచర్యలు, వైద్య సాయాన్ని అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఘటనాస్థలికి వెళ్లి సహాయచర్యల్లో పాల్గొనాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**స్పందించిన పవన్ కల్యాణ్:** ఈ అగ్ని ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదన కలిగిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ దురదృష్టకర ఘటనలో క్షతగాత్రులైన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. దీపావళి సమయంలో బాణాసంచా తయారీ కేంద్రాల్లో, సంబంధిత గోదాముల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం భరోసాగా ఉంటుందని తెలిపారు.

**హోం మంత్రి దిగ్భ్రాంతి :** రాయవరంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై హోం మంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, అగ్నిమాపక శాఖ అధికారులతో మాట్లాడి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాణసంచా తయారీ కేంద్రానికి 2026 సంవత్సరం వరకూ లైసెన్స్ ఉందని అధికారులు వెల్లడించారు. ఆరుగురు మృతి చెందినట్లు, మరో ఇద్దరు గాయపడినట్లు అధికారులు అనితకు వివరణ ఇచ్చారు. అనంతరం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయాన్ని అందించాల్సిందిగా హోంమంత్రి అనిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు.

**రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర ఘటనలో ఆరుగురు కార్మికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రమాద ఘటనపై ప్రభుత్వం ఇప్పటికే పూర్తి సమాచారం సేకరించిందని మంత్రి తెలిపారు. క్షతగాత్రులకు సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. "గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కష్టకాలంలో వారికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు మంత్రి లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

**స్పందించిన మంత్రులు:** ఈ పేలుడు ఘటనలో ఆరుగురు వ్యక్తులు మృతి చెందటం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, వాసం శెట్టి సుభాష్, బీసీ జనార్ధన్ రెడ్డి. కొలుసు పార్థసారథి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు. మంటల్లో చిక్కుకుని కార్మికులు సజీవ దహనం కావడం బాధాకరమని అన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రమాద ఘటన గురించి జిల్లా అధికారులతో మంత్రి అచ్చెన్న మాట్లాడి మృతులు, గాయపడిన వారి గురించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.


# పెట్టుబడుల ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయి



**మొదటిపేజీ తరువాయి** - భారీ ప్రాజెక్టులకు ప్రత్యేక అధికారుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయించింది.కంపెనీలు త్వరగా గ్రౌండ్ అయ్యేలా బాధ్యతను ప్రత్యేక అధికారులు తీసుకోనున్నట్లు వెల్లడించింది. ఇప్పటి వరకు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రూ.7.07 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. 6.20 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, నారాయణ, టీజీ భరత్, దుర్గేష్, బీసీ జనార్ధన్‌రెడ్డి, సుభాష్, అనగాని సత్యప్రసాద్‌లు హాజరయ్యారు.

**10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదాలు:** అదే విధంగా ఇటీవల జరిగిన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో రాష్ట్రంలో రూ.53,922 కోట్ల మేర పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. చిత్తూరు జిల్లాలో మదర్ డెయిరీ లిమిటెడ్ సంస్థ 180 మందికి ఉపాధి కల్పించేలా 427 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ జిల్లాలోనే ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ 786 కోట్లతో వెయ్యి మందికి ఉద్యోగాలు కల్పించనుండగా, అపోలో టైర్స్ 1110 కోట్ల పెట్టుబడులతో 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. తిరుపతిలో స్కై రూట్ ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 300 మందికి ఉద్యోగాలు కల్పించేలా 400 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. మడకశిరలో 1197 కోట్ల పెట్టుబడులతో 870 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. అనకాపల్లిలో వరాహ ఆక్వా ఫార్మ్ సంస్థ 32 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 3,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. విశాఖలో జె. కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 237 కోట్ల పెట్టుబడులతో 5,000 మందికి ఉపాధి లభించనుంది. చిత్తూరులో అలీప్ సంస్థ 2,500 ఉద్యోగాలు కల్పించేలా 45 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. నెల్లూరులో ఇఫ్కో కిసాన్ సెజ్ 870 కోట్ల పెట్టుబడులతో 25,000 మందికి ఉద్యోగాలు కల్పించేందుకు ఆమోదం లభించింది. కృష్ణపట్నంలో ధీరూభాయ్ అంబానీ గ్రీన్‌టెక్ పార్క్ ద్వారా 1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు కల్పించనుంది. భోగాపురంలో ఎన్.కామ్ వైజాగ్ హోటల్ 178 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా 250 మందికి ఉద్యోగాలు రానున్నాయి.

# దేశంలో 1జీబీ డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్ కంటే తక్కువ



**మొదటిపేజీ తరువాయి** - రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, నవీకరణకు, మేక్ ఇన్ ఇండియాకు ఇదే మంచి తరుణమని ప్రధాని మోదీ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. పెట్టుబడులకు అనుకూల దేశమనే పేరు రావటానికి సులభతర వాణిజ్య విధానాలు దోహదం చేశాయని ప్రధాని మోదీ చెప్పారు. "నేను మేక్ ఇన్ ఇండియా అన్నప్పుడు కొందరు పరిహాసం చేశారు. అనుమానంతో జీవించేవారు కొందరు భారత్ అధునాతన సాంకేతికతను ఎలా తయారు చేస్తుందనేవారు. ఎందుకంటే వారి హయాంలో నూతన సాంకేతికత భారత్‌కు రావటానికి ఎన్నో దశాబ్దాలు పట్టేది. దేశం వారికి సమాధానం ఇచ్చింది. ఏ దేశమైతే 2జీ కోసం పోరాటం చేసేదో నేడు ఆ దేశంలోనే దాదాపు ప్రతి జిల్లాకు 5జీ అందుబాటులోకి వచ్చింది. మన దేశంలో ఒక జీబీ డేటా ఖరీదు ఒక కప్పు ఛాయ్ కన్నా తక్కువగా ఉంది. డేటా వినియోగంలో కూడా ప్రపంచంలోని పెద్ద దేశాల సరసన నిలిచాం. భారత్‌లో డిజిటల్ కనెక్టివిటీ అనేది లగ్జరీ వస్తువు, గౌరవం కాదు. ప్రతి ఒక్క భారతీయుడి జీవతంలో భాగమైపోయింది. దేశ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 2040 అంచనాల ప్రకారం ఆరు రెట్లు పెరిగాయి. మొబైల్ ఫోన్ల తయారీలో 28 రెట్లు, ఎగుమతుల్లో 127 రెట్లు పెరుగుదల నమోదైంది. గత దశాబ్దంలో మొబైల్ ఫోన్ తయారీరంగం ప్రత్యక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పించింది."

**ప్రపంచంలోని ఐదు దేశాల్లో భారత్ ఒకటి**

"ప్రభుత్వ మద్దతుతో భారత్‌లోని పరిశ్రమలు, స్టార్టప్‌లు అనేక రంగాల్లో కలిసి పనిచేస్తున్నాయి. ప్రతి రంగంలోనూ భారత్ దూసుకుపోతోంది. అభివృద్ధి, ఇన్నోవేషన్‌కు భారత్ వేదికగా నిలిచింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి, నవీకరణకు, మేక్ ఇన్ ఇండియాకు ఇదే మంచి తరుణం. సెమీకండక్టర్ల ఉత్పత్తి, మొబైల్ టెక్నాలజీ, స్టార్టప్ ఇలా ప్రతి రంగంలో భారత్ ముందుకుపోతోంది. కొన్ని రోజుల క్రితం భారత్‌లో రూపొందించిన 4జీ టెక్నాలజీని లాంచ్ చేశాం. ఫలితంగా ఈ సాంకేతికత కలిగిన ప్రపంచంలోని ఐదు దేశాల్లో భారత్ ఒకటిగా నిలిచింది. ఆత్మ నిర్భరత, సాంకేతిక స్వాతంత్ర్యం దిశగా అడుగులు వేశాం. 4జీ, 5జీ సాంకేతికతో దేశంలోని ప్రతి ఒక్కరికి నిరంతరాయ ఇంటర్నెట్ కనెక్టివిటీని అందిస్తాం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాగా, అక్టోబర్ 8 నుంచి 11 వరకు జరిగే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 9వ ఎడిషన్‌ను ప్రధాని మోదీ ప్రారంభించారు.

## నేడే తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్

భారత నిర్వాచన ఆయోగ
ELECTION COMMISSION OF INDIA

**మొదటిపేజీ తరువాయి** - జెడ్పీటీసీ స్థానాలకు, ఆ తర్వాత సర్పంచ్, వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి. ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ ఈ నెల 9న ప్రారంభమై నవంబర్ 11న ముగుస్తుంది.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు 9న, సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు.వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీలు, 27 సర్పంచ్, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది.తొలి విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ రేపు ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 11, ఆ తర్వాత రోజు నామినేషన్ల పరిశీలన, అక్టోబర్ 15న ఉపసంహరణ గడువు ఉంది. రెండో విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు అక్టోబర్ 13న నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. నామినేషన్లకు చివరి తేదీ అక్టోబర్ 15, మరుసటి రోజు నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు అక్టోబర్ 19.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్



**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు.బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 09-10 - 2025

# జిల్లా కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తహసిల్దార్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబుబాబాద్ జిల్లా కలెక్టర్ గౌరవ అద్వైత్ కుమార సింగ్ వారి జన్మదిన వేడుకలు సందర్భంగా.. పూల బొకేలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొత్తగూడ తహసిల్దార్ రాజు

# అంబాల అభిమన్యురామ్ పుట్టినరోజు వేడుకలు

## ఇల్లందకుంట సీతారామచంద్ర స్వాముల దర్శించుకున్న వారి తల్లిదండ్రులు అంబాల రాజు స్వప్న దంపతులు

తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 08 : జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతుల వారి కుమారుడు అంబాల అభిమన్యు రామ్ 4వ పుట్టినరోజు సందర్భంగాశ్రీ సీతారామచంద్ర స్వాముల వారి దేవస్థానంలో బుధవారం రోజున జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు ముద్దుల కుమారుడైన అభిమన్యు రామ్ పై ఆలయంలోని ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించిననిర్వహించిన అనంతరం అనంతరం అర్చన చేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండి రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులైన అంబాల రాజు స్వప్న దంపతులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు.

# ఉద్యమకారుడికి జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని స్థానికుల డిమాండ్..



**తెలంగాణ సేన న్యూస్ /సంగారెడ్డి జిల్లా** ఆందోల్ నియోజకవర్గంలోని రాయికోడ్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి అంకితభావంతో సేవలందిస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు గుమ్మడి సతీష్ గారిని జడ్పిటిసి అభ్యర్థిగా ఎంపిక చేయాలని పార్టీ నాయకులు, పెద్దలు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. 2002లో పార్టీ స్థాపననుంచి ఇప్పటివరకు పార్టీ ఆదేశాల మేరకు కృషి చేస్తూ, తెలంగాణ ఉద్యమ కాలంలో హరీష్ రావు పిలుపుమేరకు రాయికోడ్ మండలంలో "ధూమ్ ధామ్" కార్యక్రమాలు, వంటావార్పులు, రాస్తారోకాలు, చలో హైదరాబాద్, హైదరాబాద్ టు సిద్దిపేట పాదయాత్ర వంటి అనేక ఉద్యమాల్లో పాల్గొని కీలక పాత్ర పోషించారు. ఉద్యమ సమయాన్నుంచి ఇప్పటివరకు ప్రతి గ్రామంలో హరీష్ రావు, కేసీఆర్ ఆదేశాల మేరకు పార్టీ అధ్యక్షులను, యూత్ నాయకులను, రైతు సంఘాలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసిన గుమ్మడి సతీష్ , బీఆర్ఎస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్నారు. ప్రజలతో మమేకమై సేవలందిస్తూ, పార్టీ పట్ల అచంచల నిబద్ధతతో ఉన్న గుమ్మడి సతీష్ ఆందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి శక్తివంతమైన నాయకుడిగా నిలిచారని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బీఆర్ఎస్ నాయకత్వం, ప్రజల అభిలాషను గౌరవిస్తూ గుమ్మడి సతీష్ గారికి జడ్పిటిసి టికెట్ ఇవ్వాలని అందరూ కోరుతున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**వేములవాడ, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలం అచ్చన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మొగిలి దేవరాజు తల్లి ముత్తవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, అలాగే మొగిలి లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏస పరశురామ్ గారి తల్లి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు మధు సీనియర్ నాయకులు ఎసా తిరుపతి,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుమన్, అంజి, దేవరాజు, అనిల్, నారాయణ, నాగరాజు,మొగిలి ప్రశాంత్, సాయి, అజయ్ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల ముఖ్య సమావేశం




**వేములవాడ, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ లో ఈ రోజు మున్సిపల్ కాంట్రాక్టు & ఔట్ సోర్సింగ్ కార్మికుల ముఖ్య సమావేశం గుమ్మి. పుల్లయ్య భవన్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మున్సిపల్ కార్మిక సంగం రాష్ట్ర అధ్యక్షులు కే రవిచంద్రన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి , సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలి అని, ప్రమాదభిమా 25 లక్షలు ఇవ్వాలి అని, ఐడి కార్డులు, ఈఎస్ఐ , పీఫ్ సౌకర్యాలు కల్పించాలని, వారంలో ఒక రోజు పూర్తి రోజు సెలవు ఇవ్వాలని, పండగ సెలవులు ఇవ్వాలని, వాహనాలకు అన్నింటికీ ఇన్సూరెన్స్ లు చేపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, అధ్యక్షులు అజ్జ. వేణు, మున్సిపల్ కార్మిక సంగం పట్టణ కార్యదర్శి పందుల. మల్లేశం, కళ్ళేపెల్లి. నర్సన్న, నరేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బిఆర్ ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి





**ముధోల్:అక్టోబర్ 08:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్:ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి దుయ్యబట్టారు.బుధవారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో కాంగ్రెస్ బాకీ కార్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతి ఇంటింటికి తిరుగుతూ బిఆర్ ఎస్ కార్యకర్తలు ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీని పటిష్ఠం చేయడమే కాకుండా స్థానిక సమరంలో అత్యధిక సీట్లు గెలిపించి తమ సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంగాధర్,నాయకులు అశోక్, ఎస్ కే బాబు,గణపతి రాథోడ్,భూమా రెడ్డి,గంగారెడ్డి,గంగారెడ్డి, విఠల్,శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్యమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**ముధోల్: 08 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్):** ముధోల్:మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో సత్యమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపనను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరై విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆడపడుచులు మంగళ హారతులతో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఆలయానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అనంతరం చింతకుంట గ్రామంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పురాతన హనుమాన్ మందిరానికి వెళ్లే మార్గంలో బ్రిడ్జికి ప్రత్యేక నిధులతో పనులను పూర్తి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. హనుమాన్ ఆలయంలో పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. దీంతో ఎమ్మెల్యేను చింతకుంట గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్,మాజీ జెడ్పిటిసి లక్ష్మి నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్ లు అనిల్, దత్తు, నాయకులు తాటివార్ రమేష్, జీవన్, ప్రశాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

## నిరంతర సీసీ కెమెరాలతో స్ట్రాంగ్ రూమ్ వద్ద పర్యవేక్షణ

## జిల్లాలోని ఖమ్మం రూరల్, మధిర, తల్లాడ స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, అక్టోబర్-08 (తెలంగాణ సేన తెలుగు దినపత్రిక ప్రతినిధి)** ఎన్నికల నియామవళి అనుసరించిస్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు, పకడ్బంది బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల, మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తల్లాడ మండలం రెడ్డిగూడెం లోని జ్యోతి జూనియర్ కాలేజ్ లలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు కలెక్టర్ సూచించారు. మొదటి విడతలో నిర్వహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ లోపల, బయట సీసీ కెమెరాలు ఏర్పాటు, రిసెప్షన్ కౌంటర్స్ నిర్వాహణ, కౌంటింగ్ హాల్ లోపల జాలీతో ఫెన్సింగ్, ఎలక్షన్ సిబ్బందికి, మంచినీటి, భోజన వసతులు, బ్యాలెట్ బాక్సులు తీసుకువచ్చే బస్సుల ట్రాఫిక్ నియంత్రణ, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నియమించాలని, పోలీసు కంట్రోల్ ద్వారా నిరంతర సీసీ కెమెరా పర్యవేక్షణ, మీడియా సెంటర్, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా వసతులు సమకూర్చాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బోనకల్, మధిర, ఎర్రుపాలెం మూడు మండలాలు, సత్తుపల్లి మధర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాల నందు పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మూడు మండలాలు, రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి జూనియర్ కళాశాల నందు ఏన్కూర్, తల్లాడ, కల్లూరు మూడు మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కల్లూర్ డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాద రావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు కరుణాకర్ రెడ్డి, రాంప్రసాద్, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చోరికి గురైన 72 సెల్ ఫోన్లను తిరిగి అప్పగించిన నిర్మల్ పోలీసులు

## మొబైల్ ఫోన్ పోయిన, చోరికి గురైనా సి.ఇ.ఐ.ఆర్.పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలి

## పోగొట్టుకున్న, చోరికి గురైన 72 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

## జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశం




**నిర్మల్,తెలంగాణ సేన న్యూస్ :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశనుసారంగా, నిర్మల్ పోలీసులు మొబైల్ దొంగతనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సి ఇ ఐ ఆర్ పోర్టల్‌ను సమర్థవంతంగా వినియోగించి నెల రోజుల్లో 72 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఇ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోగొట్టుకున్న, చోరి గురైన 72 మొబైల్ ఫోన్లు ల(ఎనిమిది లక్షల అరవై నాలుగు వేల విలువ గల ఫోన్లను) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... మొబైల్ వినియోగదారులను అప్రమత్తంగా ఉండాలన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి CEIR వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. CEIR వెబ్‌సైట్‌లో వినియోగదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో వారి వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1735 ఫోన్లు (సుమారుగా రెండు కోట్ల ఎనిమిది లక్షల ఇరవై వేల రూపాయల విలువ గల ఫోన్లను) రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని అన్నారు. సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ల కొనుగోలు, విక్రయాలపై కఠినంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వినియోగ దారులు, సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనేటప్పుడు అవి ఎక్కడి నుండి వచ్చినవి, చోరీకి గురైనవో కాదో సరిచూసుకోవాలని, అనుమానం ఉన్న ఫోన్లను కొనరాదని తెలిపారు. అంతేకాకుండా ఒకే వ్యక్తి వద్ద లేదా కొద్ది మంది వద్ద పెద్ద సంఖ్యలో మొబైల్స్ దొరికితే, వారు ఏదైనా చోరీ ముఠా లేదా అనుమానాస్పద కార్యకలాపాలలో భాగమా అనే దానిపై సమగ్ర విచారణ చేయాలని అడిషనల్ ఎస్పీకి ప్రత్యేక సూచనలు ఇచ్చారు. సి ఇ ఐ ఆర్ ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా సాంకేతికతను ఉపయోగించి మొబైల్ ఫోన్లు రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఐటి కోర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# 42 శాతం రిజర్వేషన్లకు హై కోర్టు అనుమతి ఇస్తుందన్న ఆశాబావాన్ని వ్యక్తం చేస్తున్న బీసీ నేతలు..

## బీసీ సాధికారిక సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్





**వేములవాడ, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** ప్రభుత్వం చేపట్టిన కులగణ సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తేలిన దృష్ట్యా,42 శాతం రిజర్వేషన్లకు కోర్టు అనుమతి ఇస్తుందన్న ఆశాబావాన్ని వ్యక్తం చేస్తున్నాం. రాజకీయాలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లను ఉభయ సభల్లో అఖిలపక్షం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందున,బీసీలకు కోర్టులో తప్పకుండా న్యాయం జరుగుతుంది! బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా,సామాజికంగా,విద్య,ఉద్యోగ పరంగా ఎదుగుదల లేకుండా చేయుటకై బీసీ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడతాం! వేములవాడ పట్టణంలోని రెండవ బై-పాస్ రోడ్డులో గల ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన బీసీ సాధికారిత సంఘం కార్యాలయంలో ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో బీసీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ,అఖిలపక్షం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బీసీలకు స్థానిక ఎన్నికల్లో,విద్య, ఉపాధి, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ,గవర్నర్,రాష్ట్రపతి,కేంద్రం ఆమోధంకై పంపిన రెండు బీసీ బిల్లులు పెండింగ్లో ఉండటంతో,పంచాయతీరాజ్,పురపాలక చట్టాలను సవరించి, ఆర్డినెన్స్ ఆమోధంకై గవర్నర్ కు పంపిన బిల్లులు పెండింగ్ ఉండడంతో ,రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు 42 శాతం బీసీ రిజర్వేషన్లతో నిర్వహించుటకు గాను,సుప్రీం కోర్టు 2011 లో రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించరాధని తీర్పు ఇచ్చినందున,బీసీ జనాభా 56.33 శాతానికి పెరిగిన దృష్ట్యా,సుప్రీం కోర్టు రిజర్వేషన్ల పరిమితిని పెంచుతూ జీవో 9 ద్వార ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని నరేందర్ అన్నారు.

ప్రభుత్వం జీవో 9 ద్వారా బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పించిన 42 శాతం రిజర్వేషన్లు చెల్లుబాటు కావద్దని కొందరు బీసీ వ్యతిరేకులు, హైకోర్టును, సుప్రీం కోర్టును ఆశ్రహించడం జరిగిందని,ఈ రోజు హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై న్యాయ మూర్తులు విచారణ జరిపి మళ్లీ రేపు విచారించబడు ననీ,రేపటికి వాయిదా వేసినట్లు ప్రకటించారని నరేందర్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు రేపటి కోర్టు విచారణలో,బీసీలకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జరిపిన సమగ్ర కుటుంబ కులగణన సర్వేలో బీసీ జనాభా 56.33 శాతం తేలినందున,అసెంబ్లీలో రాజకీయాలకు అతీతంగా,అఖిలపక్షం ఏకగ్రీవంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందున, బీసీ బిల్లులు గవర్నర్ వద్ద,రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నందున,కోర్టు జీవో 9 నీ సమర్థించింది రిజర్వేషన్లకు ఆమోదం తెలుపుతుందన్న సంపూర్ణ విశ్వాసం ఉందని నరేందర్ అన్నారు. సమావేశంలో బీసీ సాధికారిత సంఘం జిల్లా నేతలు మారం కుమార్,తుపుకారీ సత్యయ్య, ఉయ్యాల భూమయ్య, సిహెచ్. రామస్వామి గౌడ్, ఎట్టెం సాయి కృష్ణ,పిప్పారి సంతోష్,బుర్ర శ్రీను, కూసం రాజు,ఉయ్యాల సత్యయ్య,కొప్పుల స్వామి,ముద్రకొల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లో ఎండగడతాం..

## మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

## మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య , కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీంద్రరావు, మాజీ శాసనసభ్యులు సుంకి రవిశంకర్,వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు.





**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :**కాంగ్రెస్ బాకీ కార్డు ను సిరిసిల్ల తెలంగాణ భవన్ లో విడుదల చేసిన జిల్లా బిఆర్ఎస్ శాఖ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ మోసాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రజల్లో ఎండగడతామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బుధవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో " కాంగ్రెస్ బాకీ కార్డు " ను వినోద్ కుమార్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు పూర్తి కావస్తున్నా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ దాదాపు 420 హామీలను ఇచ్చిందని, హామీల అమలు కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కానీ ఇతర ఎలాంటి ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులను, ప్రజా ప్రతినిధులను నిలదీసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంటి యజమాని అనుమతి తీసుకుని ప్రతి ఆడబిడ్డకు, వారి కుటుంబ సభ్యులకు వివరించి కాంగ్రెస్ మోసాలను ఎత్తిచూపుతామని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రజల్లో వెళ్లి ఓటు అడిగే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేకుండా పోతుందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తిరస్కరించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని వినోద్ కుమార్ తెలిపారు. మోసపోయేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు కాబట్టే ఆచార సాధ్యం కానీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పారని వినోద్ కుమార్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలు ఇక సాగవు అని, వాస్తవాలు ప్రజలు గ్రహించారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడబిడ్డకు రూ.. 2,500 ఇస్తామని చెప్పి 22 నెలలు గడుస్తున్నా నయా పైసా ఇవ్వలేదని, ఈ లెక్కన ప్రతి ఆడబిడ్డకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.55,000 బాకీ పడిందని వినోద్ కుమార్ తెలిపారు. వృద్ధులకు అదనంగా 2000 రూపాయలు పెన్షన్ ఆధారంగా ఇస్తామని చెప్పి ఇవ్వలేదని ఈ లెక్కన ఒక్కొక్క వృద్ధునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ఒకొక్క వికలాంగునికి 44 వేల రూపాయలు బాకీ పడ్డారని, ప్రతి ఇంటికి తులం బంగారం బాకీ పడ్డారని వివరించారు.

నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగులు ఇస్తామని చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని, జెఏసి చైర్మన్ గా ఉన్న కోదండరాం ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన అన్నారు. ఉద్యోగ ఖాళీల లెక్కలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన పరీక్షల ఫలితాలు ఇప్పుడు వస్తే ఆ ఉద్యోగాలు లెక్కలు కూడా కాంగ్రెస్ తమ ఖాతాలో వేసుకుంటున్నదని వినోద్ కుమార్ అన్నారు. రైతు బీమా, రైతు భరోసా అమలు జాడ లేకుండా పోయిందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ప్రవీణ్, మాజీ లైబ్రరీ చైర్మన్ శంకరయ్య, సెస్ చైర్మన్ చికల రామారావు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, సెస్ డైరెక్టర్లు శ్రీనివాసరావు ,నారాయణరావు, లక్ష్మీనారాయణ,హరిచరణ్రావు, మాజీ జడ్పీ చైర్మన్ అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ కళా చక్రపాణి, మనోహర్ రెడ్డి,వివిధ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ఎల్లారెడ్డిపేట మండలం నుండి 100 మంది యువకులు బీజేపీలో చేరిక



## బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పాల్గొని కొత్తగా చేరిన యువకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అల్లం నవీన్,లింబాద్రి ప్రవీణ్,నేవూరి శ్రీనివాస్ రెడ్డి, చందనం రామకృష్ణ,పెద్దవిని వెంకట్,భాను,శ్రీధర్, అరవింద్,రాజేష్, భూక్య మహేష్, బానోతు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగా చేరిన యువకులు మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలో చేస్తున్న అభివృద్ధి చర్యలు తమను ఆకట్టుకున్నాయి.ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సంకల్పించాము" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముద్దుల బుగ్గారెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు చందుపట్ల లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంటా బాలకిషన్, నాయకులు నంది నరేష్,దాసరి గణేష్, చందుపట్ల రాజిరెడ్డి, రవీందర్ నాయక్, కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు...

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ ను కలిసిన నూతన అన్నబహు సాటే స్టాచు కమిటీ బైంసా



**బైంసా:అక్టోబర్ 08:తెలంగాణ సేన న్యూస్.:** బైంసా: కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ముథోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గారిని మర్యాదపూర్వకంగా బైంసా పట్నంలో నూతనంగా ఏర్పడిన అన్నబాహు సాటే స్టాచ్యూ కమిటీ కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది అదేవిధంగా గత 3సంవత్సరాలు నుంచి అన్నభావుసాటే స్టాచు అసంపూర్తికంగా ఉన్నందున దానికి అవసరమైన నిధులను మంజూరు చేపించాలని కోరడం జరిగింది ఎమ్మెల్యే గారు స్పందించి వెంబడే అన్నబాహు సాటే స్టాట్యూ కోసం కావలసిన నిధులను మంజూరు చేస్తున్నట్టు తెలపడం జరిగింది అక్కడ అసంపూర్తిగా ఉన్న పనులను వెంబడే పూర్తి చేసుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా నూతన అధ్యక్షుడు గైక్వాడ్ ఆడేల్లు మాజీ కౌన్సిలర్ బైంసా.ఉపాధ్యక్షుడు మారుతి కొత్తూరు శంకర్.బాబు.ప్రధాన కార్యదర్శి గాడెకర్ సాహెబ్రావు. కోశాధికారి చరణ్. కార్యదర్శి అశోక్. ఉత్తమ్. నాగేష్. రాజు.సాయి అదేవిధంగా ప్రధాన సలహాదారుడు బర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్ ప్రారంభించిన మైనంపల్లి హనుమంతరావు



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ పంజాల రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మల్లికార్జున ఎంటర్ప్రైజెస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రావు వారితో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాజీ ఎంపీపీ నాయిని యాదగిరి, ఉప్పల ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబాల అభిమన్యురామ్ పుట్టినరోజు వేడుకలు

## ఇల్లందకుంట సీతారామచంద్ర స్వాముల దర్శించుకున్న వారి తల్లిదండ్రులు అంబాల రాజు స్వప్న దంపతులు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి అక్టోబర్ 08 :** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతుల వారి కుమారుడు అంబాల అభిమన్యు రామ్ 4వ పుట్టినరోజు సందర్భంగాశ్రీ సీతారామచంద్ర స్వాముల వారి దేవస్థానంలో బుధవారం రోజున జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు ముద్దుల కుమారుడైన అభిమన్యు రామ్ పై ఆలయంలోని ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించిననిర్వహించిన అనంతరం అనంతరం అర్చన చేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండి రానున్న రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులైన అంబాల రాజు స్వప్న దంపతులకు మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు

# మీడియా సెంటర్ (ఎంసిఎంసి) ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

## ఎన్నికల వార్తలపై నిఘా పెట్టాలని సూచనలు.



**నిర్మల్ :అక్టోబర్ 08:తెలంగాణ సేన న్యూస్. :** స్థానిక సంస్థల ఎన్నికలలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ, మీడియా మానిటరింగ్ సర్టిఫికేషన్ కమిటీ (ఎంసిఎంసి)ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం ప్రారంభించారు. జిల్లా కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన కలెక్టర్, అనంతరం అధికారులతో మాట్లాడుతూ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి వార్తపై నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించేలా వచ్చే వార్తలు లేదా ప్రచారాలు ఏవైనా గమనించిన వెంటనే వాటి వివరాలను సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని, వాస్తవాధారిత వార్తల ప్రచారంతో ప్రజల్లో విశ్వాసం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచారం, అపోహలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీపీఆర్వో విష్ణువర్ధన్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మొండిగుట్ట యువకులు..





**నిర్మల్ :అక్టోబర్ 08:తెలంగాణ సేన న్యూస్. :** మామడ మండలంలోని మొండిగుట్ట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 50 మంది బుధవారం ఇస్లవాత్ బాలాజీ (రిషి కుమార్), బాధవత్ రమేష్, ఉప్పరి భీమేశ్ ఆధ్వర్యం లో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ ు "దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది. యువత ఈ ఆలోచనలకు ఆకర్షితులవ్వడం సంతోషకరం" అన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను డీసీసీ అధ్యక్షులు కండువా కప్పి, పార్టీ లోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్, రాథోడ్ వసంత, బోడ సునీల్, దుంగవత్ విజయ్, బోడ గజానంద్, ఆడే ప్రహ్లాద్, బోడ రాజు, జాదవ్ కిరణ్ ,మండల కాంగ్రెస్ నాయకులు, మామడ మాజీ ZPTC సోనియా సంతోష్ ,యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పలువురు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు చార్జీల పెంపును విరమించుకోవాలి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్ :** ఆర్టీసి బస్సు ఛార్జీల పెంపును ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను తగ్గించే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాడతామని పేర్కొన్నారు. చార్జీల పెంపును నిరసిస్తూ ఈ నెల 9 వ తేదీన నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఆర్టీసీ బస్సులలో ఆర్టిసి క్రాస్ రోడ్ లోని బస్ భవన్ కు చేరుకొని వినతిపత్రం అందజేయనున్నట్లు వివరించారు. రెతి ఫైల్ బస్టాండ్ నుండి తలసాని ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమంలో భాగంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ఉదయం 10.00 గంటలకు సికింద్రాబాద్ లోని రెతిఫైల్ బస్టాండ్ నుండి ఆర్టీసీ బస్సులో బస్ భవన్ వరకు వెళతారు. అక్కడ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ KTR, మాజీమంత్రి హరీష్ రావు లతో కలిసి నగరానికి చెందిన ఎమ్మెల్యేలు ఆర్టీసీ MD కి వినతిపత్రం అందజేస్తారు.

# సమ్మక్క సారక్క(రేణుక బాయి)భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలి

## వేసుకుంటున్న భూ యజమాని



**ముధోల్:అక్టోబర్ 08:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్: మండలంలోని ఎడ్బిడ్ తండా గ్రామంలో గత 30 సంవత్సరాల క్రితంనుండి ఉన్న తమ భూమిని ఇప్పుడు కొందరు కబ్జాదారులు ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారు.భూమి తమ పేరు మీదున్న కొందరు వ్యక్తులు తమను భయ బ్రాంతులకు గురి చేస్తూ భూమి కాజేయాలని చూస్తున్నారని భూ యజమాని రేణుకాబాయి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు కేటాయించిన భూమిలో సమ్మక్క సారమ్మ దేవాలయం కొరకు 1 ఎకరం 30 గుంటల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు.అందులో మిగిలిన 2 ఎకరాల భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ విడిసి నుండి సైతం తమను బహిష్కరించి గ్రామస్తులే నానా ఇబ్బందులు పెడుతున్నారని వెల్లడించారు. ఈ ఆక్రమణలో ఓ పెద్ద నాయకుడు తమపై కక్ష కట్టి ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడని వాపోయారు.30 సంవత్సరాల నుండి కాపాడుకుంటున్న తమ భూమిని కాజేయడం ఎంత వరకు న్యాయమని ఆవేదన చెందుతున్నారు.గత 3 నెలల నుండి తమకు చిత్రహింసలు పెడుతున్నట్లు జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఏఎస్పీ కి ఫిర్యాదు చేసిన రాజకీయ ఒత్తిళ్లతో ఉన్నతాధికారులు సైతం తమకు న్యాయం చేయట్లేదని ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా తమపై దయ చూపి ఉన్నతాధికారులు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# రాజన్న ఆలయ దర్శనాలు నిలిపితే ఆందోళనలు తప్పవు

## బిజెపి రాష్ట్ర నాయకుడు ప్రతాప రామకృష్ణ

## పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్





**వేములవాడ, అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో దర్శనాలు నిలిపివేయాలనే చర్యలు తీసుకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ హెచ్చరించారు. పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఎన్నో దేవాలయాలను అభివృద్ధి చేసినా ఎక్కడా దర్శనాలు నిలిపిన దాఖలాలు లేవని, వేములవాడలో కూడా అదే పద్ధతి కొనసాగించాలని డిమాండ్ చేశారు. దర్శనాలు నిలిపితే బీజేపీ పక్షాన తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఏ హిందూ ఆలయాల్లోనూ దర్గాలు ఉండవని, వేములవాడలో దర్గా ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. హిందూ ఆలయాల్లో సమాధులు ఉంటే వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు. బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ..భీమన్న గుడిలో ఏర్పాట్లు పూర్తికాకముందే రాజన్న ఆలయంలో దర్శనాలు నిలిపివేస్తామని వినిపిస్తోందని, అలాంటి నిర్ణయం తీసుకుంటే బీజేపీ పక్షాన భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమాన్లు,గుడిసె మనోజ్, వివేక్, కట్కం శ్రీనివాస్, రేగుల రాజకుమార్, మామిండ్ల లక్ష్మీరాజం, సగ్గు రాహుల్, బిల్ల కృష్ణ,నామాల శేఖర్, నేరెళ్ల సాయి, కీసర యశ్వంత్, పాల్గొన్నారు.

# వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో శస్త్ర చికిత్సలు

## 24 గంటల్లో 20 ఆపరేషన్లు

## వైద్యులకు సూపరింటెండెంట్ అభినందన





**వేములవాడ ,అక్టోబర్ 8 (తెలంగాణ సేన) :** వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మరో సారి 24 గంటల్లో 20 వివిధ రకాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేశారు వైద్యులు. ఇందులో సాధారణ కాన్పులు 4, ఆపరేషన్లు ద్వారా 9, కంటి ఆపరేషన్లు 4, జనరల్ సర్జరీలు 2 , ఆర్థో ఆపరేషన్ ఒకటి ఉన్నాయి. ఆపరేషన్లు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్లు సంధ్య, సోనీ, మాధవి ,పిల్లల వైద్యులు సుభాషిణి, చారి, రమణ, ఆర్థోపెడిక్ డాక్టర్ అనిల్,మత్తు వైద్యులు రాజశ్రీ, తిరుపతి, రవీందర్,కంటి వైద్యులు డాక్టర్ రత్నమాల, నర్సింగ్ ఆఫీసర్స్ ఝాన్సీ, జ్యోతి,అనసూయ, బ్లోసమ్ తో పాటు ఇందులో పాల్గొన్న ఇతర సిబ్బంది ని ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ పెంచలయ్య అభినందించారు. పేద ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అంకిత భావంతో అందించాలని తెలియజేశారు.

# పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా సబ్బని నరేష్ నామినేషన్



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం ముగిసింది పలువురు నామినేషన్ దాఖలు చేశారు అందులో భాగంగా పద్మశాలి సంఘం పట్టణ సహాయ కార్యదర్శి గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు సబ్బని నరేష్ నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధి కోసం నా వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని, నాకు సహాయ కార్యదర్శిగా అవకాశం రావడానికి పద్మశాలి సంఘం సభ్యులు తమ విలువైన ఓటు వేసి నన్ను గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన బీసీ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**నర్సంపేట డివిజన్ ప్రతినిధి తెలంగాణ సేన :** వరంగల్ లో పోలు విజయలలిత – కుమారస్వామి ల కుమారుడు శరత్ చంద్ర – హిరణ్మయి ల వివాహం బుధవారం రోజున హన్మకొండ పల్లం కన్వర్షన్ హాలులో జరిగిన వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను సుఖసంతోషాలతో నిండు నూరేండ్లు సంతోషంగా చల్లగా ఉండాలని ఆశీర్వాదిచారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్ యాదవ్ తో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారుల పోటీ

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీల విస్మరించిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెపుతాం

## సమాలోచన సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల హెచ్చరిక






**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్:** బిర్లా ప్లానిటోరియం భాస్కర్ ఆడిటోరియం లో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమాలోచన సమావేశం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ ఉద్యమ సంఘాల,ఉద్యమ జేఏసీల,పార్టీల నేతలు, ప్రతినిధులు పాల్గొనారు.ఈ సందర్భంగా గత అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని నేపథ్యంలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు నుండి ఉమ్మడి అభ్యర్థులను నిలబెట్టి అధికార కాంగ్రెస్ పార్టీ కి తగిన విధంగా బుద్ధి చెప్తామంటూ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించకుండా కేసీఆర్ ప్రభుత్వం దశాబ్ద కాలం అణిచివేతకు పాల్పడ్డారని, నేడు ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా రెండు సంవత్సరాలుగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ఉద్యమకారులను మభ్య పెడుతుందని మండిపడ్డారు. ఇప్పటివరకు కనీసం ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీ కూడా ప్రకటించకపోవడం విచారకరం అన్నారు. అందుకే వచ్చే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులను ఓడించి ఉద్యమకారుల సత్తా చాటుతాం అంటూ వక్తలు పిలుపునివ్వడం జరిగింది. రెండు వందల ఉద్యమకారుల ప్రతినిధులతో జరిగిన ఈ సమాలోచన సదస్సు లో తెలంగాణ ఉద్యమ కారుల సంఘాల నేతలు ప్రఫుల్ రామ్ రెడ్డి, నల్లా రాధకృష్ణ, చంద్రన్న ప్రసాద్,డా: చీమ శ్రీనివాస్, తుల్జారెడ్డి, కంచర్ల బద్రి,షేక్ షావాలి, యాదగిరి,వెంకట మల్లయ్య, అంజలి,రాంబాబు లావణ్య,సుధాకర్, ప్రొ. తిరుపతి,డా: షోయబ్, 1969 ఉద్యమకారులు బాల కిషన్ రావు, రాందాస్, అన్వర్ పటేల్, పాండు గౌడ్, శంకర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 09 - 10 - 2025

# పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై మొండిగా ఏపీ మొండిగా ముందుకు



ఆ ప్రాజెక్టు సాధ్యం కాదని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) హైడ్రాలజీ అంచనా తేల్చినా ఏపీ ప్రభుత్వం ముందుకే సాగుతున్నది. ఏపీ సర్కారు నోటిఫికేషన్?మొండిగా ముందుకెళ్తున్న పొరుగురాష్ట్రండిజైన్లతోపాటు లిఫ్టు టన్నెళ్లు కట్టేచోట ఇన్వెస్టిగేషన్లకు 9.2 కోట్ల కేటాయింపుఅసాధ్యమని సీడబ్ల్యూసీ చెప్పినా పెడచెవిన పెడుతున్న బాబు సర్కారుతెలంగాణ జలహక్కులను కొల్లగొట్టే ప్రాజెక్టుకు కేంద్రం అండతో అడుగులు పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్ట్‌పై ఏపీ మొండిగా ముందుకెళ్తున్నట్టు కనిపిస్తున్నది. ఆ ప్రాజెక్టు సాధ్యం కాదని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడీఏ) హైడ్రాలజీ అంచనా తేల్చినా ఏపీ ప్రభుత్వం ముందుకే సాగుతున్నది. అందులో భాగంగానే ఇప్పుడు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిసింది. ప్రాజెక్ట్ డిజైన్‌తో పాటు లిఫ్ట్‌లు, టన్నెళ్లు కట్టే చోట ఇన్వెస్టిగేషన్ చేయడం, కేంద్రం నుంచి అనుమతులు వచ్చేందుకు వీలుగా రిపోర్టును తయారు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు సమాచారం. ఇందుకోసం రూ.9.20 కోట్లు కేటాయించినట్టు తెలుస్తున్నది. వాస్తవానికి బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఏపీ ఇప్పటికే పూర్తిచేసిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఎకడెకడ ఏమేం నిర్మించాలో ముందే నిర్ణయం జరిగిందని, ఓ నిర్మాణ సంస్థ ద్వారా డీపీఆర్‌ను సిద్ధం చేయించారని చెప్తున్నారు. అయి తే, డీపీఆర్‌ను తాజాగా తయారు చేస్తున్నామని చూపేందుకే నోటిఫికేషన్ పేరుతో డ్రామాలు ఆడుతున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్రం నుంచి కూడా ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు స్వయంగా కేంద్ర మంత్రులతో మంతనాలు జరుపుతున్నారన్న చర్చ జరుగుతున్నది. పోలవరం నుంచి బనకచర్ల వరకు నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును తలపెట్టింది. అందులో భాగంగా బొల్లాపల్లి వద్ద 170 టీఎంసీల సామర్థ్యంతో ఓ రిజర్వాయర్‌ను నిర్మించాలని భావిస్తున్నది. రూ.80 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టి.. రాయలసీమకు నీటిని తరలించేందుకు కసరత్తులు చేస్తున్నదిసమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) తయారీకి నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిసింది. ప్రాజెక్ట్ డిజైన్‌తో పాటు లిఫ్ట్‌లు, టన్నెళ్లు కట్టే చోట ఇన్వెస్టిగేషన్ చేయడం, కేంద్రం నుంచి అనుమతులు వచ్చేందుకు వీలుగా రిపోర్టును తయారు చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్టు సమాచారం. ఇందుకోసం రూ.9.20 కోట్లు

# మోహన్ బాబుకు భారీ షాక్.. యూనివర్సిటీకి భారీ జరిమానా



మోహన్‌బాబు శ్రీవిద్యానికేతన్ యూనివర్సిటీకి భారీగా జరిమానా పడింది. ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ రూ.15 లక్షల జరిమానా విధించింది. మోహన్‌బాబు యూనివర్సిటీకి భారీగా జరిమానా పడింది. విద్యార్థుల నుంచి ఎక్కువ ఫీజులు వసూలు చేయడంతో పాటు ఆదాయాన్ని వెల్లడించకపోవడం విద్యార్థుల హాజరు నిర్వహణలో అవకతవకలు, ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేయడం వంటి ఆరోపణల నేపథ్యంలో ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ రూ.15 లక్షల జరిమానా విధించింది. దీంతో ఆ మొత్తాన్ని యూనివర్సిటీ చెల్లించింది.2022-23 నుంచి గత ఏడాది సెప్టెంబర్ 30 వరకు విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.26,17,52,872 కూడా తిరిగి చెల్లించాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఆ మొత్తాన్ని విద్యార్థులకు రూ.15 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. ఆ యూనివర్సిటీ అనుమతి గుర్తింపును ఉపసంహరించాలని ప్రభుత్వానికి, యూజీసీ, ఏఐసీటీఈ, పీసీఐ, ఐసీఆర్, ఎన్‌సీహెచ్‌పీ, హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సెల్‌కు కమిషన్ సిఫారసు చేసింది.

# ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేద్దాం.. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పిలుపు



ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు. తన ఆహ్వానం మేరకు ఈ నెల 16న శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ప్రధాని మోదీ వస్తున్నారని అన్నారు. పధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పిలుపునిచ్చారు. తన ఆహ్వానం మేరకు ఈ నెల 16న శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకునేందుకు ప్రధాని మోదీ వస్తున్నారని అన్నారు. తన ఆహ్వానం మన్నించినందుకు ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యుడు మేడ మురళీధర్ రేఖా గౌడ్‌తో కలిసి భ్రమరాంబ, మల్లికార్జున స్వామివార్లను బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం అర్చకులు శేష వస్త్రాలతో సన్మానించి, తీర్థ ప్రసాదం, స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. అన్ని శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యమైన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## 22 ఏళ్ల తర్వాత గురించి కాదు.. ఇప్పటి బాధలు పట్టించుకోండి


# సీఎం చంద్రబాబుకు షర్మిల హితవు





పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన పాఠశాలలో కలుషిత నీటిని తాగి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం గిరిజన పాఠశాలలో కలుషిత నీటిని తాగి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణాంధ్ర 2047 కాదు.. ఇప్పుడు గిరిజన బిడ్డలు పడుతున్న బాధల గురించి పట్టించుకోవాలని సూచించారు. విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మీడియాతో మాట్లాడుతూ.. విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను చూస్తుంటే సోమాలియా దేశ స్థితిగతులు . కురుపాం లాంటి ఘటనలు మళ్లీ జరగకుండా సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. హైలెవల్ కమిటీ వేసి హాస్టళ్లపై, విద్యార్థుల చదువులపై నిరంతరం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ హాస్టళ్లలో చదువుకొనే 228 ఆడబిడ్డలకు ఒకటే బాత్ రూమ్ ఉందట.. దీనిపై స్వయంగా రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని వైఎస్ షర్మిల తెలిపారు. హాస్టళ్లలో ఒకే రూంలో 17 మంది నేలమీదే నిద్రిస్తున్నారట. ఇది కూడా హైకోర్టు ప్రభుత్వాన్ని మందలించిన అంశమే అని అన్నారు.. దీనికి సీఎం చంద్రబాబు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఇదే విషయంపై కూటమి ప్రభుత్వాన్ని నేను సూటిగా ప్రశ్నించానని అన్నారు. గుడుల మీద ఉన్న శ్రద్ధ బడుల మీద లేదా అని అడిగా.. ఇందులో తప్పు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఇవ్వాళ కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత త్రాగునీటితో ఇద్దరు బిడ్డలు చనిపోయి, 128 మంది ఆసుపత్రుల పాలైన ఘటన ఇందుకు నిదర్శనం కాదా? బడి బాగుంటే ఈ దారుణం జరిగేదా? గుడితో పాటు బడి బాగుపడాలని అడగడం నేరమా ? నేను అడిగిన ప్రశ్నకు మతం రంగు ఎందుకు పులిమారు అని నిలదీశారు.వ్యక్తిగతంగా తనకు అన్ని మతాలు సమానమే అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ప్రభుత్వ పెద్దలు మాత్రం ఒక మతానికి పెద్దపీట వేస్తున్నారని.. మిగతా మతాల వారికి అభద్రతా భావం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఒక మతాన్ని అజెండాగా ఎత్తుకున్నారని అన్నారు. గుడులు కడతాం అంటే మజీదులు, చర్చ్ లు కూడా కడతాం అని చెప్పాలి కదా? పురోహితులతో పాటు ఇమాంలు, ఫాస్టర్లకు ప్రభుత్వ సహాయం ఉండాలి కదా ? ముఖ్యమంత్రిగా ఉండి అన్ని మతాలను సమానంగా చూడాలి కదా అని ప్రశ్నించారు. దళితవాడల్లో, హాస్టల్లో బాత్ రూమ్ లు లేవని, వాటిని కల్పించాలని మాత్రమే తాను డిమాండ్ చేశానని అన్నారు. హాస్టళ్లలో కనీస వసతులు లేవని.. నేను మాట్లాడింది నేరంగా చూశారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననం చేశారని మండిపడ్డారు. మా అమ్మ, నాన్న, నా భర్త,బిడ్డలను దూషించారని ఆవేదన చెందారు. నా సంస్కారం మీద మాట్లాడే మీకు ఎక్కడ ఉంది సంస్కారమని ప్రశ్నించారు. ముగ్గురు బిడ్డల ప్రాణాలు తీయడం మీ సంస్కారమా అని నిలదీశారు. కురుపాం బిడ్డల చావులకు చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ల గురించి నేను మాట్లాడితే.. గుడికి టాయిలెట్ కి లింక్ పెట్టారు? అంత భయం ఎందుకు ? అని నిలదీశారు. లోపాలను ఎత్తి చూపిస్తే మతాల గురించి మాట్లాడటం మాని.. హాస్టళ్లలో ముందు వసతులు కలిపించాలని డిమాండ్ చేశారు.సీఎం చంద్రబాబు గారు స్వర్ణాంధ్ర 2047 కాదు%ొ% స్వర్ణాంధ్ర హాస్టల్స్ విజన్ 2027 కావాలని షర్మిల సూచించారు. ఎప్పుడో 22 ఏళ్ల తర్వాత పరిస్థితి గురించి కాదు.. ఇప్పుడు గిరిజన బిడ్డలు పడుతున్న బాధలు గురించి పట్టించుకోవాలని సూచించారు. 2047 వరకు ఎదురుచూసే పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు చదువుతున్న బిడ్డలకు 2047 విజన్ ఏం ఉపయోగపడుతుందని ప్రశ్నించారు. అందుకే స్వరాంధ్ర హాస్టల్స్ విజన్ 2027 ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టళ్లను బాగుచేయాలని హితవు పలికారు. హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలన్నారు. మీరు మౌలిక సదుపాయాలు కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను సందర్శిస్తామని.. హాస్టళ్లలో బిడ్డలతో సంతకాల సేకరణ చేపడతామన్నారు. కురుపాం లాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఒక హైలెవల్ కమిటీని వేయాలని, నిరంతర పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు.

# ఆపరేషన్ అసలు కాంగ్రెస్!



కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఒక్కొక్కరిగా సీనియర్ నేతలకు చెక్ పెడుతున్న రేవంత్‌నిన్న కంటోన్మెంట్, నేడు జూబ్లీహిల్స్ నియోజకవర్గంతాజాగా అంజన్, అజారుద్దీన్‌కు వ్యతిరేకంగా పావులుపారాచూట్ నేతలకే ప్రాధాన్యమిస్తున్న రేవంత్ వర్గంగత అసెంబ్లీ ఎన్నికల్లోనూ పలుచోట్ల ఇదే ఆపరేషన్! కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు ఉపఎన్నికల్లో మరోసారి టికెట్ వస్తుందని ఆశపడ్డారు. కానీ అనూహ్యంగా ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చెప్పి పక్కన కూర్చోబెట్టారు. మరో సీనియర్ నేత అంజన్‌కుమార్ మూడు పర్యాయాలు సికింద్రాబాద్ ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. ఏఐసీసీ నేతలతో మంచి సంబంధాలున్న నాయకుడు. జూబ్లీహిల్స్ టికెట్ ఆశిస్తున్నట్టు ప్రకటించారు. కానీ కొన్నిరోజులకే మంత్రి పొన్నం ప్రభాకర్ 'స్థానికులకే టికెట్' అంటూ అంజన్ ఆశలపై నీళు చల్లారు. అజారుద్దీన్, అంజన్‌కుమార్ యాదవ్ ఇద్దరూ కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు. ఇతర పార్టీల నుంచి వలస వచ్చినవాళ్లు కూడా కాదు. మొదటి నుంచీ కాంగ్రెస్‌నే నమ్ముకొని ఉన్నవాళు .అయినాఈ'అసలు కాంగ్రెస్' నేతలకు పార్టీలో ప్రతికూల పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయి? ఢిల్లీలోని అధిష్ఠానమే అభ్యర్థిని ఎంపిక చేస్తుందనే కాంగ్రెస్ పార్టీ సంప్రదాయానికి భిన్నంగా ఈ ఇద్దరు నేతలకు వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ ఎందుకు పావులు కదుపుతున్నది? సీఎం వర్గంలో కీలకంగా వ్యవహరించే మంత్రి పొన్నం ప్రభాకర్ అధిష్ఠానంతో సంబంధం లేకుండా 'స్థానికులకే టికెట్' అనే ప్రకటన చేయడం వెనక మర్మమేమిటి? ఇప్పుడు అధికార కాంగ్రెస్‌లో సీనియర్లు మొదలు కార్యకర్తల వరకు జరుగుతున్న ప్రధాన చర్చ ఇది. జూబ్లీహిల్స్‌లోనే కాదు ఇటీవల కంటోన్మెంట్ ఉపఎన్నికలో, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలు,గతరెండేండ్లలోపార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలను విశ్లేషిస్తే..ఇదిపక్కాప్రణాళికలోభాగమనిఅనుమానాలువ్యక్తం చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ నేతలను పక్కకు తప్పించేందుకు 'ముఖ్య నేత' కనుసన్నల్లో పార్టీలో 'ఆపరేషన్ అసలు కాంగ్రెస్' నడుస్తున్నదా? అనే ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు పలు ఉదాహరణలు చూపుతున్నారు.జూబ్లీహిల్స్‌లో అసలు వర్సెస్ వలసజూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టికెట్ కోసం కాంగ్రెస్‌లో జరుగుతున్న కుమ్ములాట కీలక మలుపు తీసుకున్నది. పార్టీ అధిష్ఠానానిదే తుది నిర్ణయం, సర్వేల్లో బలమున్న వారికే టికెట్ అంటూ సీఎం సహా పార్టీ కీలక నేతలు తరచూ ప్రకటనలు చేస్తున్నా టికెట్ పందేరంలో మాత్రం అసలు కాంగ్రెస్ వర్సెస్ వలస కాంగ్రెస్ నేతలమధ్యపోరునడుస్తున్నదని సీనియర్ నేతలు చెప్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజారుద్దీన్ మాజీ క్రికెటర్, మైనార్టీ నేత. మొదటి నుంచీటికెట్‌రేసులోఉన్నారు. కాంగ్రెస్ విధానాల మేరకు ప్రచారానికి ఆయనేనేతృత్వంవహించాల్సి ఉంటుంది. అయితే సీఎం వర్గం మొదటి నుంచీఆయననుబైపాస్‌చేసి నియోజకవర్గంలోపార్టీకార్యక్రమాలు చేపడుతున్నది. ఇది ఆయనకు చెక్ పెట్టేవ్యూహంలోభాగమేనని తేలిపోయింది.అయితే అజార్‌ను కావాలనే పక్కనపెట్టారనేసంకేతం బయటికొస్తే బద్నాం అవుతామనే భయంతో సీఎం వర్గం'ఎమ్మెల్సీ'అస్త్రాన్నిప్రయోగించిందని భావిస్తున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్‌టికెట్ ఆశిస్తున్నానని మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ చాలా రోజుల కిందటే ప్రకటించారు. అనూహ్యంగా ఆయనకు చెక్ పెట్టేందుకు సీఎం వర్గం 'స్థానిక' వాదాన్ని తెరపైకి తెచ్చింది. స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రకటన చేశారు. ఇలా ఇద్దరు సీనియర్ నేతలను పక్కకు తప్పించేందుకు ఎమ్మెల్సీ అస్త్రం, స్థానిక వాదాన్ని ప్రయోగించడంతో 'పార్టీలో అసలు ఏం జరుగుతున్నది?' అనే ఆందోళన మొదలైంది. మరోవైపు సీఎం వర్గం ఎత్తుగడలను గ్రహించి అజార్, అంజన్‌కుమార్‌యాదవ్ అప్రమత్తమయ్యారు. అంజన్‌కుమార్ తనకు అనుకూలంగా నియోజకవర్గంలో పోస్టర్లు, బ్యానర్లు వేయించగా, అజారుద్దీన్ సైతం రేసులోకి రావడంతో సీఎం వర్గం కంగుతిన్నది.ప్యారాచూట్ నేతలకే ప్రాధాన్యంజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సీఎం వర్గం అసలు కాంగ్రెస్ నేతలకు చెక్ పెట్టి, వలస నేతలకు ప్రాధాన్యం ఇస్తున్నదని సీనియర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నవీన్‌యాదవ్, సీఎన్ రెడ్డి, బొంతు రామ్మోహన్ తదితరుల పేర్లను తెరపైకి తెచ్చి పార్టీ శ్రేణుల్లో అయోమయం సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రధానంగా నవీన్‌యాదవ్‌కు టికెట్ ఇప్పించేందుకుసీఎంవర్గంశాయశక్తులాపని చేస్తున్నదని, అధిష్ఠానానికి పంపే నివేదికల్లోనూ ఈ తరహా జిమ్మిక్కులు చేస్తున్నారని అనుమానిస్తున్నారు. స్థానికులకే టికెట్ అనే ప్రతిపాదనను మంత్రి పొన్నం తెరపైకి తీసుకురావడం వెనకఆంతర్యం ఇదేనని అనుమానిస్తున్నారు. అంజన్‌కుమార్‌యాదవ్ ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలోనూ 'ప్యారాచూట్ నేతలకు సీఎం వర్గం ప్రాధాన్యం ఇవ్వడం వెనక డబ్బులా? ఇంకేమైనా మర్మం ఉన్నదా?' అనే సందేహం వ్యక్తంచేశారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నిక సమయంలోనూ పార్టీ సీనియర్ నేతల్ని కాదని సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన వర్గం వలస నేతను తెరపైకి తెచ్చారని గుర్తుచేస్తున్నారు.అయితే పార్టీ అధికారంలోకి వచ్చి అప్పటికి కొంతకాలం మాత్రమే కావడంతో ఎవరూ ఈ కుట్రను అర్థం చేసుకోలేకపోయారని సీనియర్లు పేర్కొంటున్నారు. సీనియర్లు అయితే ప్రతి విషయానికి నేరుగా అధిష్ఠానం వరకు వెళ్తారని సీఎం, ఆయన వర్గం భయపడుతున్నారన్న చర్చ జరుగుతున్నది. వలస నేతలైతే తాము చెప్పినమాట వింటారన్న భావనలో ఉన్నట్టు చెప్తున్నారు. అందుకే చిక్కినప్పుడల్లా అసలు కాంగ్రెస్ నేతల రాజకీయ ప్రస్థానాన్ని ఖతం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఓ సీనియర్ నేత విశ్లేషించారు. ఇందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సీనియర్ నేత, మాజీ మంత్రి చిన్నారెడ్డిని తప్పించి ఆయన స్థానంలో మేఘారెడ్డిని తీసుకువచ్చారని గుర్తుచేస్తున్నారు. పాలకుర్తిలో సీనియర్ నేత జంగా రాఘవరెడ్డి ఊసే లేకుండా చేశారని, జగిత్యాలలో సీనియర్ నేత జీవన్‌రెడ్డిని ముప్పు తిప్పలు పెట్టి, అక్కడ బీఆర్ఎస్ నుంచి గెలిచిన సంజయ్‌ను తెచ్చి పెట్టారని చెప్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి ఉన్నదని ఉదహరిస్తున్నారు. దీనిని బట్టి తాను తెచ్చి పెట్టిన వలస నేతలను బలోపేతం చేసేందుకు రేవంత్, ఆయన వర్గం నిత్యం పావులు కదుపుతూనే ఉన్నారని సీనియర్ నేతలు కుండబద్దలు కొడుతున్నారు.

# అడిగినంత ఇస్తరా? బుల్డోజర్ పంపాల్నా?



మేము అడిగినంత ఇవ్వండి. లేదంటే మీ ఇల్లు రోడ్డు విస్తరణలో పోతుంది. మీ ఇంటి మీదికి బుల్డోజర్ వస్తుంది జాగ్రత' అంటూ సిద్దిపేట జిల్లాలో పలువురికి బెదిరింపు కాల్స్ వస్తున్నాయట. 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' పేరుతో రెండు రోజులుగా కాల్స్ చేస్తూ హల్‌చల్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలే ఆరోపిస్తున్నాయి. : 'మేము అడిగినంత ఇవ్వండి. లేదంటే మీ ఇల్లు రోడ్డు విస్తరణలో పోతుంది. మీ ఇంటి మీదికి బుల్డోజర్ వస్తుంది జాగ్రత' అంటూ సిద్దిపేట జిల్లాలో పలువురికి బెదిరింపు కాల్స్ వస్తున్నాయట. 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' పేరుతో రెండు రోజులుగా కాల్స్ చేస్తూ హల్‌చల్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్గాలే ఆరోపిస్తున్నాయి. సిద్దిపేట పట్టణంతోపాటు జిల్లాలోని ఇతర ప్రాంతాలకు చెందినవారికి ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఇదంతా జిల్లా కాంగ్రెస్‌కు చెందిన ఓ అధికారిక వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేశారని సమాచారం. ఈ అంశంపై నేతల మధ్య పెద్ద ఎత్తున చర్చ జరిగినట్టు తెలుస్తున్నది. ఇప్పటికే మన పార్టీ లీడర్లు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని, ఇప్పుడు కొత్తగా 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' పేరుతో డబ్బులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించినట్టు తెలిసింది. ఇదేం పద్ధతి? ఇది మన పార్టీకి మంచిదేనా? అని ఆగ్రహం వ్యక్తంచేసినట్టు సమాచారం.ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ తదితర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు కాంగ్రెస్ నేతలు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగానే ఫోన్ చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే ఇల్లును రద్దు చేయిస్తామని బెదిరిస్తున్నారని అంటున్నారు. మొదటి దశ బిల్లు రాగానే, కొందరు నేతలు లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి తామే చేయించామంటూ అందినకాడికి దోచుకుంటున్నారని కాంగ్రెస్ శ్రేణులే ఆరోపిస్తున్నాయి. 'ప్రభుత్వం మాది. మేము చెప్తే అదే జరుగుతుంది. డబ్బులు ఇవ్వకపోతే తస్మాత్ జాగ్రత' అంటూ బెదిరిస్తున్నారని పేర్కొంటున్నారు. దీంతో 'వచ్చే బిల్లు ఇల్లు కట్టడానికే సరిపోవడం లేదు. పైగా ఇలా వసూళ్లకు పాల్పడితే ఇల్లు కట్టుకోవడం ఎందుకు?' అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని, దీనికి తోడు ఇప్పుడు 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' పేరుతో వసూళ్లకు తెగబడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారట.'ఫోర్స్' వెనుక ఎవరు?బెదిరింపు కాల్స్ వచ్చిన ఫోన్ నంబర్లను పరిశీలించగా ట్రూ కాలర్‌లో 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' అని వస్తున్నదట. దీంతో ఈ 'రేవంత్‌రెడ్డి ఫోర్స్ సిద్దిపేట' వెనుక ఎవరున్నారనే చర్చ జరుగుతున్నది. వీరికి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది సీనియర్ నేతల అండదండలు ఉన్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే.. ఈ పరిణామాలపై మరికొంత మంది సీనియర్ కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నట్టు తెలుస్తున్నది. పార్టీ పరువును తీస్తున్నారంటూ తప్పుబడుతున్నారట. ఒక వర్గంపై మరో వర్గం పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నట్టు తెలిసింది. 'ఫోర్స్ వెనుక మీ నాయకుడు ఉన్నాడంటే, కాదు మీ నాయకుడే ఉన్నాడ'ంటూ' ఒకరి మీద ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నట్టు తెలిసింది. మొత్తంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులే ఈ ముఠా వెనుక ఉన్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.అధికారులకు సైతం తప్పని బెదిరింపులుజిల్లాలో కాంగ్రెస్ నేతలు అధికారులను వేధిస్తున్నారే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఇటీవలే ఓ మండలాధికారి తాను ఇక్కడ పని చేయలేనని, బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారని సమాచారం. 20 మందికిపైగా కాంగ్రెస్ పార్టీ నేతలు వచ్చి తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారని తెలిసింది. ఆయన మొబైల్ ఫోన్‌ను బలవంతంగా గుంజుకొని మానసికంగా ఇబ్బంది పెట్టారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి. కాంగ్రెస్ నాయకులు గంటలపాటు తిష్ట వేస్తున్నారని, ప్రతి ఫైల్‌నూ చూస్తూ, అక్కడే పైరవీలు చేస్తున్నారని అధికారులు వాపోతున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాలను తమకు అనుకూలంగా తయారు చేయిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అలా కాదని ఎవరైనా అధికారులు ఎదురు చెప్తే వేధింపులకు గురిచేస్తున్నారని, 'ప్రభుత్వం మాది. మేము చెప్పినట్టే నడుచుకోవాల్సిందే' అని హుకూం జారీ చేసి ఫైల్‌ను సిద్ధం చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీంతో మండలాల్లో పనిచేస్తున్న అధికారులు హడలిపోతున్నారు. అటు నష్టపోయిన అర్హులకు సర్దిచెప్పలేక, ఇటు నేతలకు తలొగ్గలేక మానసికంగా ఇబ్బంది పడుతున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# శారీరక, మానసిక ఆరోగ్యం కోసం రోజూ 30 నిముషాలు ఓం పఠించి చూడండి..



హిందూ ధర్మంలో ఓం శబ్దానికి ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంది. "ఓం" అనేది ఆది శబ్దంగా పరిగణించబడుతుంది. ధ్యానం లేదా యోగా సెషన్లలో ఓం ను పఠించడం వల్ల శారీరక, ఆధ్యాత్మిక శక్తిని పెంచుతుంది. అంతేకాదు ఏకాగ్రతను పెంపొందించడంతో పాటు దైవంతో సంబంధాన్ని సులభతరం చేయడంలో సహాయపడుతుంది. అయితే రోజూ 30 సార్లు ఓం అని పఠిస్తే కలిగే అద్భుతమైన లాభాలు అనేకం. ఓం శబ్దానికి హిందూ ధర్మంలో విశిష్ట స్థానం ఉంది. ఓం చిహ్నం త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణువు, శివుడితో ముడిపడి ఉంటుంది. "ఓం" ప్రతి భాగం త్రిమూర్తులోని విభిన్న కోణానికి అనుగుణంగా ఉంటుంది.

**విధ్వంసకారుడు, పరివర్తనకర్త అయిన శివుడిని సూచిస్తుంది.**

అటువంటి ఓంకార శబ్దంతో అధ్యత్మికంగానే కాదు శారీరకంగా కూడా అనేక ప్రయోజనాలు ఇస్తుందని ఓ బాలిక నిరూపించింది. ఓం శారీరక మానసిక అలసట దూరమవుతుందని పద్నాలుగేళ్ల బాలిక పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం నిర్వహించిన సైన్ ప్రదర్శనలో ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఆ బాలిక నిరూపించిన విధానం శాస్త్రవేత్తలను కూడా ఆకట్టుకుంది. కోల్‌కతాలోని అడమ్స్ వరల్డ్ స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అన్వేష రాయ్ అనే బాలిక ఓం శబ్దం వినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రయోగాత్మకంగా నిరూపించింది. ఇందు కోసం ఆ బాలిక 17 మంది యువతీ, యువకులను ఎంచుకుని వారికి ప్రశాంత వాతావరణంలో ఓంకారాన్ని 30 నిమిషాల పాటు వినిపించింది. తర్వాత వారి శరీరంలోని ఆక్సిజన్, కార్బన్ డయాక్సైడ్ శాతాన్ని లెక్కించింది. ఓం శబ్దంతో విన్న తర్వాత ఆ యువతీ యువకుల శరీరంలో ఆక్సిజన్ పరిమాణం పెరిగి, కార్బన్ డయాక్సడ్ శాతం తగ్గడం గమనించింది. అంతేకాదు రక్తంలో ఆక్సిజన్ శాతం పెరిగి, కార్బన్‌డైయాక్సైడ్, లాక్టిక్ యాసిడ్ నిల్వలు తగ్గి.. అలసట దూరం అవుతుందని నిరూపించింది. అసలు ఓం శబ్దంకి ఉన్న శక్తిని గురించి ఆలోచన తెలుసుకోవాలనే ఆసక్తిని అన్వేష ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. అన్వేష బగేశ్వర్ నుంచి 68 కి.మీ. దూరంలో ఉన్న కేదారీనాథ్‌కు కొంతమంది పూజారులు రోజూ కాలినడకన రోజూ నీటిని తీసుకెళ్తున్నారు. ఈ సమయంలో పుజరుల్లో ఎటువంటి ఆయాసం, అలసట కనిపించడం లేదని గుర్తించింది. ఎలా ఇలా అంటూ ఆశ్చర్యంగా ఆ పూజారులను అబ్జర్వ్ చేసింది. అప్పుడు పూజారులు నీటిని తీసుకుని వెళ్తూ.. ఓం కారాన్ని జపిస్తూ వెళ్తున్న విషయాన్నీ గుర్తించింది. ఓం శబ్దమే వారికి శారీరక మానసిక శక్తిని ఇస్తుందని భావించి ఓంకారంపై ప్రయోగాన్ని చేయాలని భావించింది. ఓం శబ్దం ద్వారా శరీరంలో 430 హెర్ట్జ్‌ల పౌనః పున్యాలను వెలువడుతున్నట్లు గుర్తించింది. ఈ విషయాన్నీ నిర్ధారించుకోవడానికి వివిధ ల్యాబొరేటరీల్లో ఐదు ప్రయోగాలను నిర్వహించింది.

**30 నిమిషాలు ఓం జపిస్తే ఏమవుతుంది?**

"ఓం" అని 30 నిమిషాలు ఎక్కువసేపు జపించడం వల్ల మనస్సు, శరీరం, ఆత్మపై తీవ్ర ప్రభావాలు ఉంటాయి. ఈ శబ్దం లయబద్ధంగా పునరావృతం చేయడం ధ్యాన స్థితిని ప్రేరేపిస్తుంది. విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. "ఓం" కంపనాలు స్వర తంతువుల ద్వారా, శరీరంలో ప్రతిధ్వనిస్తాయి కనుక ఓం కార నాదం నాడీ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, మనస్సును ప్రశాంతపరుస్తుందని, మానసిక స్పష్టతను పెంచుతుందని నమ్మకం. ధ్యానం మనిషిని ట్రాన్స్‌లోకి వెళ్ళేలా చేస్తుంది. దీంతో అంతర్గత శాంతి, ఆధ్యాత్మిక సంబంధాన్ని సులభతరం చేస్తుంది ఓంకారం నుంచి వెలువడే ప్రత్యేక పౌనఃపున్యం కలిగి శబ్దాలు శరీరంలోని న్యూరోట్రాన్స్‌మిటర్స్‌తోపాటు హార్మోన్ల (సెరోటినిన్, డోపమైన్) స్థాయిని పెంచుతాయి. ఈ ప్రక్రియకు రక్తంలో ఆక్సిజన్ స్థాయిలు పెరగడమే కారణమని అన్వేష రాయ్ తెలియజేసింది.

**మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..**

నోట్ : ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.. పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి. టీవీ9 తెలుగు దీనిని ధృవీకరించలేదు

# పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. ప‌స్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

**పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్**

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

**ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే**

**దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే**

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

**పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు**

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

**రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే**

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

**మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..**

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రోజుని ఆరోగ్యకరమైన ఈ ఐదు టిఫిన్స్ తో మొదలు పెట్టండి.. పుష్కలమైన శక్తి మీ సొంత







ఆరోగ్యంగా ఉండాలంటే అల్పాహారం స్కిప్ చేయవద్దు అని నిపుణులు చెబుతారు. మన దేశంలో అల్పాహారం విషయంలో కూడా భిన్న రుచులున్నాయి. కొంతమంది ఉదయం టీతో పాటు బ్రెడ్, రస్క్, నమ్కీన్ మొదలైన వాటిని తినడానికి ఇష్టపడతారు. మరికొందరు అల్పాహారంలో బంగాళాదుంప పరాఠా, పూరీ మొదలైన వాటిని కూడా తీసుకుంటారు. అయితే మరికొందరు ఇడ్లీ, ఉప్మా వంటి వాటిని తింటారు. ఈ రోజు రోజుని మొదలు పెట్టే ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి తెలుసుకుందాం, ఇవి ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. పుష్కలంగా శక్తిని ఇస్తాయి. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు. భారతదేశంలో చాలా మంది ఉదయం టీతో రోజుని ప్రారంభిస్తారు. అల్పాహారం పేరుతో టీతో పాటు కుకీలు, బిస్కెట్లు, నమ్కీన్ మొదలైన వాటిని తీసుకుంటారు. ఇవి శరీరానికి దాదాపు ఎటువంటి పోషకాలను అందించవు. పైగా ఆరోగ్యానికి హానికరం. ఉప్పు కలిపిన స్నాక్స్, టీతో బిస్కెట్లు వంటివి తినడం అసిడిటీకి కారణమవుతాయి. ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకోవడం కూడా ముఖ్యం. ఎందుకంటే రాత్రంతా ఏమీ తినకపోవడంతో కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఉదయం తీసుకునే అల్పాహారం మధ్యాహ్నం భోజనం చేసే వరకు శక్తిని ఇస్తుంది. కనుక టిఫిన్ గా ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం ముఖ్యం. ఎవరైనా సరైన అల్పాహారం తీసుకోక పోయినా లేదా అల్పాహారంలో ఆరోగ్యకరమైనవి తినకపోయినా త్వరగా అలసిపోవడమే కాదు త్వరగా స్నాక్స్ ని తినాలని కోరుకుంటారు. ఇలా అనారోగ్యకరమైన స్నాక్స్ తినడం వల్ల బరువు పెరుగుతారు.

1 / 7

ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా. ఆరోగ్యంగా ఉండటానికి మీరు మీ ఆహారంలో వివిధ రకాల ధాన్యాలతో చేసిన ఆహారాన్ని చేర్చుకోవాలి, ఎందుకంటే ఇవి శరీరంలోని పోషకాల లోపాన్ని తీరుస్తాయి. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారు. ఈ రోజు ఆరోగ్యకరమైన అల్పాహారాల గురించి ఈ రోజు తెలుసుకుంటాము. ఇవి చాలా ఆరోగ్యకరమైనవి కూడా.

2 / 7

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

తెప్లా: గుజరాతీ ప్రజల అల్పాహారం. తెప్లా, రుచికరమైనది మాత్రమే కాదు. పోషకాలతో కూడా నిండి ఉంటుంది. ఎందుకంటే చాలా మంది దీనిని మల్టీగ్రెయిన్, సాధారణంగా చిక్‌పా , మిల్లెట్ పిండి, గోధుమ పిండితో తయారు చేస్తారు. శీతాకాలంలో కసూరి మెంతిని తెప్లాలో కూడా ఉపయోగిస్తారు. ఇది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. తెప్లాను వేయించడానికి, శుద్ధి చేసిన నూనెకు బదులుగా దేశీ నెయ్యి లేదా ఇంట్లో తయారుచేసిన వెన్నను ఉపయోగించవచ్చు.

3 / 7

మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది. మల్టీగ్రెయిన్ పిండి: పెసర పప్పు, శనగపిండి, సుజీ, మొక్కజొన్న పిండి కలిపి మల్టీగ్రెయిన్ చీలా తయారు చేసుకుని అల్పాహారంగా తినవచ్చు. రోజువారీ ఇబ్బందులను నివారించడానికి అన్ని పదార్థాలను కలిపి రుబ్బుకుని సిద్ధంగా ఉంచుకోవచ్చు. ఈ చీలాకు వివిధ రకాల కూరగాయలను జోడించడం వల్ల ఇది మరింత ఆరోగ్యకరమైన అల్పాహారంగా మారుతుంది.

4 / 7

సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. సుజీ ఉప్మా లేదా పాన్‌కేక్: ఉదయం గోధుమలతో చేసిన లేదా సుజీ ఉపయోగించి ఉప్మా లేదా పాన్కేక్ తయారు చేసుకోవచ్చు. ఈ రెండు ఆహారాలు కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. పోషకాలతో కూడా సమృద్ధిగా ఉంటాయి. ఈ రెండు విషయాలలోనూ నూనెను పరిమిత పరిమాణంలో ఉపయోగిస్తారు. కనుక ఇది ఫిట్‌నెస్ దృక్కోణంలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

5 / 7

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

**ఓట్స్**: అల్పాహారంలో ఓట్స్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఓట్స్ తో తయారు చేసే ఓట్ ఆహారంలో ఫైబర్, ప్రోటీన్, మాంగనీస్, ఫాస్పరస్, రాగి, ఇనుము, సెలీనియం, విటమిన్ బి1, జింక్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి మీకు శక్తిని ఇవ్వడంలో పాటు మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

6 / 7

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

**బార్లీ**: ఆరోగ్యకరమైన అల్పాహారంగా బార్లీ వంటకాలు బెస్ట్ ఎంపిక. బార్లీ కిచిడి, బార్లీ ఉప్మా, బార్లీ గంజిని ఉదయమే అల్పాహారంగా తీసుకోవచ్చు. బార్లీ గంజిని సిద్ధం చేయడానికి ఎక్కువ సమయం పట్టదు. ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. బార్లీ శీతలీకరణ ప్రభావాన్ని కలిగి ఉన్న ధాన్యం కనుక వేసవి కాలంలో బార్లీ గంజిని తీసుకోవాలి. మీరు పాలతో తీపి గంజి చేయవచ్చు లేదా ఉప్పు గంజిని పెసలుతో కలిపి తయారు చేసుకోవచ్చు. దీనికి వేరుశనగపప్పు జోడించడం వల్ల రుచితో పాటు పోషకాలు కూడా పెరుగుతాయి.

# ఫ్రిడ్జ్ లో వీటిని ఎలా పెడుతున్నారు ఏ ఏ రాక్ లలో ఏవి పెడుతున్నారు




ఫ్రిడ్జ్ లో అన్నీ పదార్థాలు ఉంచటం ఆరోగ్యానికి మంచిది కాదన్న విషయం మనలో చాలా మందికి తెలియదు. కొన్ని వస్తువులు తక్కువ ఉష్ణోగ్రతలలో నిల్వ చేయకపోతే త్వరగా పాడవుతాయి, ఇంకొన్ని మాత్రం చల్లదనంతో నష్టం వాటిల్లుతుంది. అందుకే సరైన రీతిలో నిల్వ చేసే పద్ధతులు తెలుసుకోవడం అవసరం. బంగాళదుంపలు, ఉల్లిపాయలు వంటి వాటిని చల్లని ప్రదేశంలో ఉంచడం వల్ల తేమ చేరి మొలకలు రావడం జరుగుతుంది. ఇవి గదిలో, గాలి చల్లగా ఉండే చోట ఉంచడం మంచిది. అలాగే క్యారెట్, ముల్లంగి, కాలీఫ్లవర్ వంటి కూరగాయలు మాత్రం తక్కువ ఉష్ణోగ్రతల్లో నిల్వ చేస్తే ఎక్కువ కాలం తాజాగానే ఉంటాయి. ఆకుకూరలు నేరుగా ఫ్రిడ్జ్ లో ఉంచడం వల్ల తేమ చేరి పాడైపోతాయి. వాటిని మొదటగా శుభ్రంగా కడిగి నీరు పూర్తిగా తొలగించిన తర్వాతే ఫ్రిడ్జ్ లో పెట్టాలి. అలాగే కూరగాయలను ప్లాస్టిక్ కవర్ లేదా గట్టి సంచుల్లో ఉంచడం వల్ల గాలి వెళ్లదీయక పాడైపోతాయి. కాబట్టి కాగితపు సంచులు లేకపోతే పలుచటి కాటన్ బట్టలో చుట్టి పెడితే తాజాగా ఉంటాయి. తేమ ఉండే పదార్థాలు ఫ్రిడ్జ్‌లో ఉంచినప్పుడు త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంటుంది. కాలీఫ్లవర్, నారింజ, జామలు, క్యారెట్ వంటి పదార్థాలను వాడే ముందు కడగడం మంచిది కానీ నిల్వ చేసే సమయంలో తడిగా ఉంచకూడదు. శుభ్రంగా తుడిచిన తర్వాత ఫ్రిడ్జ్ లో ఉంచితే ఎక్కువ రోజులు నిలుస్తాయి. ఫ్రిడ్జ్ లో ప్రతి రాక్ ను అవసరానికి అనుగుణంగా వాడాలి. ఎగువ భాగంలో ఉడకబెట్టిన పదార్థాలు, మధ్య భాగంలో పాలు, పెరుగు వంటి పదార్థాలు ఉంచితే మంచిది. తలుపులో సాస్ బాటిళ్లు, తాగునీరు వంటి వస్తువులకు స్థానం ఇవ్వాలి. ఏదైనా తినే పదార్థాన్ని ఫ్రిడ్జ్ లో పెట్టేటప్పుడు మూత పెట్టకుండా పెడితే దాని వాసన మారిపోతుంది. అంతేకాదు ఆ వాసన వేరే ఆహార పదార్థాలకు కూడా అంటుకొని అవి కూడా పాడైపోయే ఛాన్స్ ఉంది. అందుకే ఫ్రిడ్జ్ లో ఏది పెట్టినా మూత పెట్టి ఉంచాలి. ఆహారాన్ని క్లాత్, పేపర్ లో చుట్టి నిల్వ చేయడం మంచిదే.. కానీ గట్టిగా చుట్టడం వల్ల గాలి వెళ్లదు. దాంతో వేడి నిలిచిపోతుంది. ఇలా ఉంచిన పదార్థం త్వరగా పాడయ్యే అవకాశం ఉంటుంది. ఈ సూచనలను పాటిస్తే ఫ్రిడ్జ్ వినియోగం వల్ల కలిగే నష్టం నివారించవచ్చు. పదార్థాలు తాజాగా ఉండేలా చూసుకోవచ్చు.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..? ఈ జ్యూస్ తాగితే అంతా సెట్ అయిపోతుంది..!



వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఇవి తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్ లో ఉంటుంది.. గుండెకు మంచిదంటున్నారు నిపుణులు..!



ప్రస్తుత కాలంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది. ప్రాసెస్డ్ ఫుడ్ కు బదులుగా డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. రోజూ కొన్ని గింజలను మితంగా తింటే శరీరానికి శక్తి లభించడంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇప్పటి జీవనశైలి కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు బాగా పెరిగిపోతున్నాయి. పనిలో ఒత్తిడి, శారీరక శ్రమ తగ్గిపోవడం, వేళకు తినకపోవడం, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి కారణాలు చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి దారితీస్తున్నాయి. ఇది గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చు. ఈ సమస్యను ఎదుర్కోవడం కోసం సరైన ఆహారం తీసుకోవడం అవసరం. బాదంలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. రోజూ కొన్ని బాదం గింజలు నానబెట్టి తింటే.. శరీరానికి శక్తి అందడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. బాదం వల్ల గుండె పనితీరు మెరుగవుతుంది. సహజమైన తీపి కలిగిన ఖర్జూరాల్లో పాలీఫినాల్స్ ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ 2 లేదా 3 ఖర్జూరాలు తినడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. పిస్తా గింజల్లో పోషకాలు అధికంగా లభిస్తాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తొలగించడంలో సహకరిస్తాయి. ఉదయాన్నే 5 నుంచి 6 పిస్తా తినటం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా లభించే వాల్ నట్స్ గుండెకు ఎంతో మేలు చేస్తాయి. ఇవి మంచి కొవ్వులను పెంచుతూ.. చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించే లక్షణం కలిగి ఉంటాయి. ఎండుద్రాక్షలో సహజ తీపిదనంతో పాటు విటమిన్ లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రాత్రిపూట నానబెట్టి ఉదయం తినటం చాలా మంచిది. జీడిపప్పులో హెల్తీ ఫ్యాట్స్ ఉన్నాయి. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడతాయి. అయితే ఎక్కువగా కాకుండా మితంగా రోజూ కొన్ని తీసుకోవాలి. ప్రూన్స్ ఎండబెట్టిన పండ్లు. ఇవి ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఫైబర్ వల్ల కొలెస్ట్రాల్ కరిగిపోతుంది. వీటిని స్నాక్ లా లేదా సలాడ్ లో కలిపి తినొచ్చు. పెకాన్స్ అనే గింజల్లో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఇవి చెడు కొలెస్ట్రాల్ తగ్గించి గుండెను కాపాడతాయి. శరీర బరువు నియంత్రించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడం అనేక సమస్యలకు కారణమవుతుంది. అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా ఉండాలంటే ప్రాసెస్డ్ ఫుడ్ కి బదులుగా డ్రై ఫ్రూట్స్ ను ఆహారంలో చేర్చాలి. ఇవి ఆరోగ్యంగా ఉండేందుకు సహాయపడతాయి, గుండెను కాపాడతాయి. ప్రతిరోజూ తగిన మోతాదులో తీసుకుంటే మెరుగైన ఆరోగ్యాన్ని పొందొచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 09 - 10 - 2025

# ఆ రోజులు గుర్తుకొస్తున్నాయి




'నా కెరీర్ లో అక్టోబర్ నెలను మరచిపోలేను. ఎందుకంటే దాదాపు పద్దెనిమిది ఏళ్ల క్రితం నేను నటించిన తొలి చిత్రం "హ్యాపీడేస్" 2007లో ఇదే నెలలో విడుదలై, ఘన విజయం సాధించి, నా కెరీర్ నే మలుపు తిప్పింది. అందుకే నా జీవితంలో అక్టోబర్ మాసం గుర్తుండి పోయింది. ఇప్పుడు కానిస్టేబుల్ చిత్రం కూడా ఇదే నెలలో విడుదలవుతుండటంతో ఆ రోజులు గుర్తుకు వస్తున్నాయి' అని హీరో వరుణ్ సందేశ్ అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి జంటగా జాగృతి మూవీ మేకర్స్ పతాకంపై ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో బలగం జగదీశ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్ లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "సమాజంలో జరుగుతున్న అంశాల ప్రేరణతో ఈ చిత్రాన్ని మలచడం జరిగింది. కమర్షియల్, ఎంటర్టైన్మెంట్, సందేశం వంటి అంశాలను మిళతం చేసి రూపొందించడం జరిగింది" అని అన్నారు. నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "ఈ చిత్రానికి సెన్సార్ యు/ఎ సర్టిఫికెట్ లభించింది. ఈ నెల 10న చిత్రాన్ని భారీగా విడుదల చేయబోతున్నాం. ఒక అమ్మాయికి అవమానం జరిగితే దాని పరిణామాలు ఎలా ఉంటాయి అన్న అంశాన్ని చూపించాం. అమ్మాయిలతో పాటు తల్లి తండ్రులు కూడా ఈ సినిమాను చూడాలి" అని అన్నారు. దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. మాట్లాడుతూ, ట్రైలర్, పాటలకు వచ్చిన స్పందన సినిమా పట్ల మా నమ్మకాన్ని పెంచింది. నిర్మాత కథను నమ్మి స్వేచ్ఛ ఇవ్వడం వల్లనే ఈ సినిమా తెరపైకి వచ్చింది" అని అన్నారు.

# ఆ ఇద్దరు హీరోల కోసం ఏదైనా చేస్తా



యంగ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి 'కేజీఎఫ్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'తెలుసు కదా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటిస్తుండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం దీపావళి కానుకగా.. అక్టోబర్ 17న థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన శ్రీనిధి శెట్టి వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది. తాజాగా, శ్రీనిధి ఆసక్తికర కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. ఇందులో భాగంగా యాంకర్.. మహేష్ బాబు, ఎన్టీఆర్‌తో అవకాశాలు వస్తే మీరు ఏ హీరోతో చేస్తారని ప్రశ్నించగా.. శ్రీనిధి స్పందిస్తూ.. "ఒకేసారి ఆ ఇద్దరితో నటించే అవకాశం వస్తే నేను కచ్చితంగా ఆ చిత్రాలను చేస్తాను. ఈ ప్రాజెక్ట్స్ కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి పని చేస్తాను. మహేష్ బాబు, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశం రావడం కోసం ఎంతో మంది సెలబ్రిటీలు ఎదురుచూస్తుంటారు. అలాంటికి ఇద్దరి సినిమాల్లో నాకు ఒకే సారి చాన్స్ వస్తే ఎవరు వదులుకోరు. వారిద్దరూ పాన్ ఇండియా స్థాయిలో ఎంతో మంచి ఆదరణ సొంతం చేసుకున్నారు. కాబట్టి వారి కోసం నేను ఏమైనా చేస్తాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం శ్రీనిధి కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.



# దీపావళి బరి నుంచి తప్పుకున్న 'లిక్'


కోలీవుడ్ యంగ్ హీరో ప్రదీప్ రంగనాథన్ 'డ్రాగన్' సినిమాతో హిట్ అందుకుని ఫుల్ జోష్‌లో ఉన్నాడు. ప్రస్తుతం వరుస ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీ అయిపోయాడు. త్వరలో ప్రదీప్ డ్యూడ్, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ రెండు సినిమాలు దీపావళి బరిలో ఉన్నాయి. రెండు ఒకేసారి రిలీజ్ కాబోతుండటంతో.. 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' మూవీని వాయిదా వేసినట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. రెండు ఒక రోజు గ్యాప్‌తో విడుదల చేయడం చిత్రబృందానికి ఇష్టం లేకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తాజాగా, ఈ విషయంపై మూవీ మేకర్స్ స్పందిస్తూ ట్విట్టర్ ద్వారా అధికారిక ప్రకటనను విడుదల చేశారు. "ఈ రెండు సినిమాలు ఒకే ట్రాక్‌పై ఉన్న రెండు రైళ్లలాగే ఎదురెదురుగా ఢీకొనడం ఎవరికీ ఉపయోగపడదు. మా ప్రియమైన హీరో ప్రదీప్ రంగనాథన్ పట్ల నిజమైన ప్రేమతో ఈ రెండు చిత్రాల వెనుక ఉన్న కృషిని గౌరవిస్తూ.. మేము లిక్ విడుదల వాయిదా వేస్తున్నాం. ఈ సినిమా డిసెంబర్ 18న రిలీజ్ చేయాలని ఆలోచనాత్మకంగా నిర్ణయించుకున్నాము. మైత్రీ మూవీస్ సమన్వయం చేసుకోవడానికి మేము ఎంత ప్రయత్నించినా.. మాకు ఒక విషయంపై ఒక అభిప్రాయం రాలేకపోయాము. రెండు సినిమాలు ఒకదానికొకటి పోటీ పడకుండా.. దేనికదే ప్రకాశించేలా వాయిదా వేయడం తెలివైన పని అని మేము నమ్ముతున్నాము. ప్రదీప్ రంగనాథన్, డ్యూడ్ టీమ్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. ఈ సంతోషకరమైన దీపావళికి ఘన విజయం సాధించాలని కోరుతున్నాము" అని రాసుకొచ్చారు. కాగా, ఈ చిత్రంలో ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటిస్తున్నారు.ఈ రొమాంటిక్ కామెడీ మూవీని స్టార్ హీరోయిన్ నయనతార భర్త విఘ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఎస్ జె సూర్య, యోగిబాబె, గౌరీ జీ కిషన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాను సెవెన్ స్క్రీన్ స్టూడియోస్, రౌడీ పిక్చర్స్ బ్యానర్‌పై నయనతార, లలిత్ కుమార్ నిర్మిస్తున్నారు.

# విశ్వక్ సేన్, కేవీ అనుదీప్ కాంబోలో 'ఫంకీ'.. టీజర్ వచ్చేది అప్పుడే




టాలీవుడ్ యువ నటుడు విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్నతాజా చిత్రం 'ఫంకీ'. వరుస ఫ్లాప్‌లతో సతమవుతున్న విశ్వక్ ఎలాగైన హిట్టు కొట్టాలనే కసితో ఈ సినిమాను చేస్తున్నాడు. ఈ సినిమాకు జాతిరత్నాలు, ప్రిన్స్ వంటి కామెడీ సినిమాలను తెరకెక్కించిన కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తుండగా.. తమిళ నటి కాయదు లోహర్ కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ సినిమా టీజర్‌ను అక్టోబర్ 10న విడుదల చేయబోతున్నట్లు చిత్ర నిర్మాత నాగవంశీ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం చిత్ర పరిశ్రమపై సెటైరికల్‌గా తెరకెక్కుతుంది.

# లాజిక్‌లెస్ కామెడీతో 'మిత్రమండలి' ట్రైలర్



ప్రియదర్శి, విష్ణు, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, నిహారిక ఎన్ఎమ్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'మిత్రమండలి'. అక్టోబరు 16న థియేటర్లలోకి రానుంది. కొన్నాళ్ల క్రితం రిలీజైన టీజర్, పాటలు ఆకట్టుకోగా.. తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. నిర్మాత బన్నీ వాస్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ట్రైలర్ చూస్తుంటే ఫన్నీగా ఉంది. 'జాతిరత్నాలు' తరహాలో నవ్వించడమే మూవీ టీమ్ లక్ష?్యంగా పెట్టుకున్నట్లు కనిపించారు. వెన్నెల కిశోర్, సత్య తదితరులు కూడా కామెడీతో నవ్వించేలా కనిపిస్తున్నారు. దీపావళి బరిలో 'మిత్రమండలి'తో పాటు కిరణ్ అబ్బవరం 'కె ర్యాంప్', సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332